జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :285 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన చలో ఢిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
- తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దాం

పరిశ్రమలకు భారీ ప్రోత్సాహకాలు

- మంత్రివర్గం కీలక నిర్ణయాలు
- 48 అజెండా అంశాలకు ఆమోదం
- అమరావతి నిర్మాణానికి రూ.1,925 కోట్ల పనులు
- డేటా సెంటర్, సెమీకండక్టర్ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్
- భారీ పెట్టుబడులకు భూకేటాయింపులు
- క్వాంటమ్ వ్యాలీలో హార్డ్‌వేర్ తయారీ పార్కు
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.698.90 కోట్లు
- బయోగ్యాస్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు ఊతం
- రక్షణ పరిశ్రమల మౌలిక సదుపాయాలకు ఆమోదం
- పర్యాటక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకాలు

అమరావతి

పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్, పరిశ్రమలకు ఫుల్ జోష్ అమరావతి నిర్మాణానికి మరింత ఊపు, రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. భారీ పారిశ్రామిక ప్రాజెక్టుల నుంచి సెమీకండక్టర్ తయారీ వరకు సాగునీటి పనుల నుంచి స్వచ్ఛ ఇంధనం వరకు పలు రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. భూకేటాయింపులు, పెట్టుబడుల ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వర్చువల్‌గా జరిగిన మంత్రివర్గ సమావేశంలో 48 అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. ఈ భేటీలో రాజధాని నిర్మాణానికి - మిగతా3లో

తుపాను బాధితులకు అండగా నిలవండి

- పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ప్రభుత్వ సహాయక చర్యలు పూర్తిగా విఫలమయ్యాయని జగన్ విమర్శ
- టీడీపీ నేతలు బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ
- సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని వ్యాఖ్య

అమరావతి

అర్నబ్ తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సహాయక చర్యలు విఫలమయ్యాయని విమర్శించారు. అధికార పార్టీ నేతలు 'బియ్యం మాఫియా'ను ప్రోత్సహిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. - మిగతా3లో

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

- బ్యాంకులే నష్టపరిహారం చెల్లించాలి
- అసాధారణ లావాదేవీలపై నిఘా
- తగ్గిన డిజిటల్ అరెస్ట్ కేసులు
- విద్యావంతులూ మోసపోతున్నారు
- డిజిటల్ అరెస్టులపై సీజేఐ ఆగ్రహం

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

- సెబీకి ఆదేశాలు ఇవ్వలేమన్న సుప్రీం
- కొత్త నియంత్రణ విధానం సృష్టించలేం
- పెట్టుబడిదారుల వివరాలపై వాదనలు
- పారదర్శకతపై పిటిషనర్ ఆందోళన

ఎరుపెక్కిన ఆకాశం..

- ఛత్తీస్‌గఢ్‌లో పలుచోట్ల రక్తవర్ణంలోకి మారిన ఆకాశం
- అర్నబ్ తుపాను ప్రభావంతోనే ఈ పరిస్థితి అని నిపుణుల అంచనా
- 'స్ట్రేంజర్ థింగ్స్' సిరీస్‌తో పోలుస్తూ నెటిజన్ల వైరల్ పోస్టులు
- ఇనుము అధికంగా ఉండే ధూళి కణాలే దీనికి కారణమని వెల్లడి
- ఏపీ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వైనం

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

- ఎల్‌నినోపై కొత్త అంచనా!
- మార్చిలోనే ఎక్కువ మరణాలు సంభవించే అవకాశం ఉందని వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మరణాల అంచనా
- నైజీరియాలో 56 వేల మరణాల ప్రమాదం ఉందన్న క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్
- ఎల్‌నినో ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం

ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసిన అర్నబ్ తుపాను

- జలదిగ్బంధంలో పలు గ్రామాలు
- అర్నబ్ తుపాను ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం
- శ్రీకాకుళం, అల్లూరి జిల్లాల్లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది
- నాగావళి, వంశధార ఉప్పొంగడంతో శ్రీకాకుళం జిల్లాలో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి

భయం వద్దు.. ఆదుకుంటాం!

- తుపాన్ బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్ల నష్టం
- కొబ్బరి, ఆయిల్‌పామ్ చెట్టుకు రూ.1,500 పరిహారం
- బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు
- విద్యుత్ పునరుద్ధరణకు అదనపు సిబ్బంది
- నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ముఖ్యమంత్రి

అమరావతి:

అర్నబ్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. తుపాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో సుమారు రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలను - మిగతా3లో

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

- దేశవ్యాప్తంగా 59 శాతం పడిపోయిన గోధుమల సాగు
- ఆందోళనలో రైతులు!
- ఎల్‌నినో ఎఫెక్ట్ రబీ పంటల సాగుపైనా పడింది
- దేశంలో ఈ రబీ పంటల సాగు విస్తీర్ణం 28.26 లక్షల హెక్టార్ల నుంచి 18.02 లక్షల హెక్టార్లకు తగ్గింది

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- అర్నబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

కాచవరం, వెంకటాయపాలెం సెగ్మెంట్లలో వైసీపీ ఎన్నికల ప్రచారం జోరు!

జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబు, ఎంపీటీసీ అభ్యర్థులు సరియం మహాలక్ష్మి, ఆరవ శ్రావణికి మద్దతుగా గడపగడపకూ ప్రచారం

కూనవరం, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూనవరం మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కాచవరం గ్రామంతో పాటు వెంకటాయపాలెం సెగ్మెంట్‌లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాచవరం గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రచారంలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబు, పోచవరం సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి సరియం మహాలక్ష్మికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఓటర్లను కలిశారు. అభ్యర్థులకు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా కూనవరం మండలంలోని వెంకటాయపాలెం సెగ్మెంట్‌లోనూ జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబు, ఎంపీటీసీ అభ్యర్థి ఆరవ శ్రావణికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఓటర్లను నేరుగా కలుస్తూ తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. రెండు సెగ్మెంట్లలోనూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గ్రామాల్లో ఓటర్లను కలిసి తమ అభ్యర్థుల తరఫున మద్దతు కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

వెంటిలేటర్‌పై ఉన్న రోగికి జనరేటర్‌తో విద్యుత్ సరఫరా చేయించిన నందపునీడి గోవిందరాజు

ఆలమూరు అక్టోబర్ 29(ప్రజాజ్యోతి): మానవత్వం చాటుకున్న చొప్పెల్లకు చెందిన దాత నందపునీడి గోవిందరాజు. తుఫాను వేళ ఆపన్నురాలికి అండగా నిలిచి ప్రాణాపాయ పరిస్థితిని తప్పించే ప్రయత్నం. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చొప్పెల్ల గ్రామానికి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి ఈవెంట్ అధినేత నందపునీడి గోవిందరాజు నిరూపించారు. అర్నబ్ తుఫాను కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఓ మహిళకు తన జనరేటర్ ద్వారా విద్యుత్ సరఫరా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన ఓ మహిళ గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు అవసరమైన ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇంటి వద్దే వైద్య సేవలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అర్నబ్ తుఫాను ప్రభావంతో ఈ నెల 27వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి గురువారం ఉదయం వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటిలేటర్‌పై ఉన్న రోగికి నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో కీలకం. ఆమెకు అందుబాటులో ఉన్న చిన్నపాటి ఇన్వర్టర్ బ్యాటరీ చార్జింగ్ అయిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ విషయాన్ని తన తమ్ముడు నందపునీడి నాయుడు చెప్పగా నందపునీడి గోవిందరాజు వెంటనే స్పందించి, తన వద్ద ఉన్న జనరేటర్ ని తోరాటి మణికంఠ స్వామి, ఆకుల అశోక్ స్వామి, పేరూరి నాయుడు ల ద్వారా పేషెంట్ ఇంటికి పంపించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. దీంతో రోగికి అవసరమైన వైద్య సదుపాయాలు నిరంతరాయంగా కొనసాగేందుకు సహకారం అందించారు.

గతంలోనూ ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

గోవిందరాజు సేవాభావం ఇదే మొదటిసారి కాదు. 2024లో చొప్పెల్ల గ్రామంలో పునర్నిర్మించిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణానికి సుమారు రూ.2 లక్షలు భారీ విరాళంగా అందించారు. అంతేకాకుండా పలువురికి తెలియకుండా గుప్తదానాలు చేస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. తుఫాను కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన క్లిష్ట సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న రోగికి జనరేటర్ సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది కోటీశ్వరులు ఉన్న చొప్పెల్ల గ్రామంలో ఇలాంటి దాత ఉండటం చాలా గొప్ప పరిణామం. ఆపదలో ఉన్నవారికి సమయానికి సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని,



గోవిందరాజు చూపిన మానవత్వం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడుతున్నారు. రోగికి అండగా నిలిచిన నందపునీడి గోవిందరాజును పలువురు అభినందిస్తున్నారు.

కూనవరంలో కూటమి అభ్యర్థుల విస్తృత ప్రచారం

కూనవరం-1 ఎంపీటీసీ అభ్యర్థి కనక లక్ష్మీ ప్రసన్నకు మద్దతుగా పాయం వెంకయ్య
ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కూటమి నేతలు, కార్యకర్తలు, యువత

కూనవరం, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు): కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలో కూటమి ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కూనవరం-1 ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొయ్యల కనక లక్ష్మీ ప్రసన్నకు మద్దతుగా గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్య పాల్గొని కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓటర్లను కలిశారు. ఎంపీటీసీ అభ్యర్థి కనక లక్ష్మీ ప్రసన్న ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది: పాయం వెంకయ్య

ఈ సందర్భంగా బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్య మాట్లాడుతూ కూనవరం-1 ఎంపీటీసీ అభ్యర్థి కనక లక్ష్మీ ప్రసన్నతో పాటు జడ్పీటీసీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే కూనవరం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు సంబంధించిన ఇంటి నిర్మాణాల స్ట్రక్చర్ విలువ జమ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలు వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం ద్వారా చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు.

ప్రచారంలో మహిళలు, యువత సందడి

ప్రచార కార్యక్రమంలో పలుచోట్ల మహిళలు హారతులతో స్వాగతం పలికారు. యువత కూటమి పార్టీల జెండాలతో పాల్గొని నినాదాలు చేస్తూ ప్రచారంలో ఉత్సాహం నింపారు. కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలో కూటమి నాయకులు విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలిశారు. ఈ కార్యక్రమంలో

టీడీపీ మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు, పొడియం అప్పారావు, ఎచు రాము, గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్. రవి, మునిగేల కృష్ణ, కూనారపు ధర్మరాజు, గొట్టాల రామకృష్ణ, బొర్ర నరసింహారావు, షరీఫ్, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, మాజీ సర్పంచ్ హేమంత్, సాయి, సింగడాల సాయి తేజ, యాలాజి, కారం అశోక్, వార్డు సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ 21వ వార్డుఎన్నికల ప్రచారంలో డాక్టర్ దార సుధీర్.

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ ఫాతిమా బీ 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి యం. సమీరా భాను,ఉస్మాన్ బేగ్ మద్దతుగా ఆయన ప్రజలను కలుసుకుని ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ ఫాతిమా బీ పాటు 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి యం. సమీరా భాను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో వైసిపి నాయకులు షేక్ హారూన్, అజ్మత్ భాష, మునీర్, మున్నా వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా మాండ్ర శివానందరెడ్డి ఇంటింటి ప్రచారం

షికారిపేట, సుబ్బరావుపేటలో ఎన్నికల ప్రచారం

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ టీడీపీ చైర్మన్ అభ్యర్థి మొల్ల సబేరున్నిసా, 15వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి దేశెట్టి సుమలత, 17వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి దేశెట్టి సరితలకు మద్దతుగా పట్టణంలోని షికారిపేట, సుబ్బరావుపేట ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. సైకిల్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కృష్ణవరం టీడీపీ అభ్యర్థి రాధకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

గన్నవరంలో పర్యటించిన టీడీపీ, బీజేపీ నాయకులు

ఎటపాక, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): ఎటపాక మండలం కృష్ణవరం ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పద్దం రాధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం గన్నవరం గ్రామంలో టీడీపీ, బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థి రాధకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఎంపీటీసీ ఎన్నికల్లో రాధను గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, బీజేపీ జిల్లా నాయకుడు బొల్లా ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు వల్లభనేని కిషోర్, ములిశెట్టి శేఖరం, మొరంపల్లి శ్రీను, టీడీపీ యువ నాయకులు దానే రాజు, గజ్జల శివ, మన్నేటి సంజు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కూటమి జడ్పీ.టి.సి,అభ్యర్థి వాళ్ళ విష్ణుప్రియ, వినూత్న ప్రచారం!..

వంటలుచేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటూ!..

వరరామచంద్రాపురం, అక్టోబర్28 (ప్రజాజ్యోతి ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ, జడ్పీ.టి.సి,అభ్యర్థి వాళ్ళ విష్ణు ప్రియ, వినూత్నరీతిగా ఓట్లు అడుగుతూ అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాలు ఇలా వి.ఆర్.పురంలో ఒక హోటల్ లో వంటలు చేస్తూ ఓట్లు అడుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓట్లు ఆడిగే విధానం ఏదైనా ప్రచారం మాత్రం అద్భుతంగా చేస్తున్నారు. విశేషం ఏంటంటే అభ్యర్థి విద్యా వంతురాలు, రాజకీయాలకు కొత్త, మంచి వాగ్ధాటి, అందరినీ కలుపుకొని పోయే విధానం, ప్రజల్లో మంచి స్పందన లభిస్తుంది. కూటమి నాయకులు ప్రెస్టేజ్ గా తీసుకొని గెలవాలి అనే నిర్ణయానికి వచ్చారు. అధికారపార్టీ కావడం అడ్వాంటేజ్. ప్రచారానికి భారీగా జనసమీకరణాలు వేగంగాసాగుతున్నాయి. ఎలాగైనా గెలవాలనే తలవంపు పట్టుదల అధికార పార్టీలో స్పష్టంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా ప్రచారం బాగా సాగుతోంది.

చిన్నర్కూర్‌లో జనసేన ప్రచార జోరు!

సోడే రమాదేవి ప్రచారానికి మహిళల హారతులు.. యువత నినాదాలతో హోరెత్తిన గ్రామం!

మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

కూనవరం: అక్టోబర్ 29. (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) చిన్నర్కూర్ ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ అభ్యర్థి సోడే రమాదేవి ఉత్సాహంగా ముందుకు సాగారు. తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన ఆమెకు గ్రామంలోని పలు ప్రాంతాల్లో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. మరోవైపు యువత జనసేన జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ప్రచార కార్యక్రమంలో సందడి చేశారు.గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సోడే రమాదేవి ప్రజలను కలుసుకుంటూ ముందుకు సాగారు. మహిళల హారతులు, యువత నినాదాలు, కార్యకర్తల ఉత్సాహంతో ప్రచార కార్యక్రమం సందడిగా సాగింది. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ బండారు సాంబశివరావు, చిన్నర్కూర్ బీజేపీ మాజీ సర్పంచ్ కారం ధారయతో పాటు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

తుఫాను అనంతరం తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి!అధికారులకు ఎంపీడీవో ఏ. రాజు ఆదేశాలు

ఆలమూరు, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): అర్నబ్ తుఫాను అనంతరం గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆలమూరు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి, తుఫాను అనంతర పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకూడదు

తుఫాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లోని వీధుల్లో పారిశుధ్య పనులు చేపట్టి, వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతోపాటు, తుఫాను అనంతరం సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

మడికి ఎంపీపీ స్కూల్ ఆవరణలో కూలిన భారీ వృక్షం పరిశీలన

మండలంలోని మడికి గ్రామంలోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో తుఫాను గాలుల కారణంగా కూలిపోయిన భారీ వృక్షాన్ని ఎంపీడీవో ఏ. రాజు పరిశీలించారు. పాఠశాల ఆవరణలో కూలిన చెట్టు కారణంగా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణమే దానిని తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలను సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తుఫాను అనంతరం ప్రజల భద్రత, ఆరోగ్యం,

మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో ఏ. రాజు సూచించారు.

ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి) పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మాచాని సునీత, ఎన్డీఏ కూటమి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా 35వ వార్డు పెద్దబావి--లక్ష్మీపేటలో బోయ అరుణ, 37వ వార్డు తేరు బజార్--మల్లారివీధిలో ఎంబీ మహేష్ కుమార్, 38వ వార్డు పేట--తోపయ్య ఆలయం ప్రాంతంలో జనసేన అభ్యర్థి ఆదిమి సరోజ గారు, 36వ వార్డు కోట వీధిలో బీజేపీ అభ్యర్థి భోగిశెట్టి సుస్మిత తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎదురైన సమస్యలను గుర్తుచేస్తూ, కూటమి ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, రూ.157 కోట్లతో 24 గంటల తాగునీటి ప్రాజెక్టు, అలాగే చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలకు, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు."అభివృద్ధి కొనసాగా లంటే, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి" అని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థికి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

గోదావరి పుష్కరాలనుదృష్టిలో పెట్టుకొని!.. పుష్కరస్నాన ఘట్టాల పరిశీలన!..

డి.ఎస్.పి,ఉదయ పావని!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి) రానున్నగోదావరి మహా పుష్కరాలకు సంబంధించి, ఇప్పటి నుండే తగు జాగ్రత్తలు, చింతూరు డి.ఎస్.పి, ఉదయ పావని, సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) కృష్ణ, వరరామచంద్రాపురం, మండలంలో ఉన్న గోదావరి పుష్కర, ఘాట్లను పరిశీలించారు. గురువారంఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ తగుసూచనలు సలహాలు చేశారు. పుష్కరాలను అత్యంత పకడ్బందీగా గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఏ విధమైనటు వంటి ఇబ్బంది కలగకుండా సీ.సీ కెమెరాలు, ఏర్పాటుచేసి విజయవంతంగా పుష్కరాలను,వి జయవంతం చేయాలని ఉద్దేశంతో వడ్డిగూడెం, శ్రీ రామగిరిలో, గోదావరి, పుష్కర ఘాట్లను సందర్శించడం జరిగిందని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఏర్పాట్లు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండే పరిశీలన చేస్తున్నామన్నారు. ఈ

స్నాన ఘట్టాల ఏర్పాట్లు పరిశీలన కార్యక్రమంలో వరరామచంద్రాపురం, ఎస్సై ఎస్.కె.సాధిక్, ఎటపాక, సర్కిల్ ఇన్స్పెక్టర్, (సి.ఐ), కృష్ణ, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

కాపుగోంపల్లిలో సీపీఐ, వైఎస్సార్‌సీపీ జోరుగా ఇంటింటి ప్రచారం

కృష్ణవరం ఎంపీటీసీ అభ్యర్థి సున్నం పున్నమ్మ

జెడ్పీటీసీ అభ్యర్థి కాక కామేశ్వరికి మద్దతుగా ఓట్ల అభ్యర్థన

ఎటపాక, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): గన్నవరం పంచాయతీ పరిధిలోని కాపుగోంపల్లిలో గురువారం సీపీఐ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కృష్ణవరం ఎంపీటీసీ స్థానానికి సీపీఐ తరఫున పోటీ చేస్తున్న సున్నం పున్నమ్మ, వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి కాక కామేశ్వరి గెలుపు కోసం గ్రామంలోని ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన నాయకులు, అభ్యర్థుల తరఫున ప్రజలకు తమ విజ్ఞప్తిని తెలియజేస్తూ స్థానిక సమస్యలు, గ్రామాభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి, నిరుపేదలు, గిరిజనుల సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ అభ్యర్థులు ప్రాధాన్యత ఇస్తారని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేసేందుకు తమ అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సున్నం పున్నమ్మ, కాక కామేశ్వరికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఓటర్లను కలిసి తమ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, వల్లభనేని సత్యనారాయణ, ఎలిశాల నాగరాజు, మాజీ సర్పంచ్ గడ్డం భద్రమ్మ, పూసా మురళీకృష్ణ, పిట్టల వెంకటయ్య, పోచమ్మ, గడ్డం వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయం

- ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కమ్మూరు నాగరాజు

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు అనంతపురం నగర కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా నగరంలో కూటమి మేయర్ మరియు కార్పొరేటర్ అభ్యర్థుల భారీ మెజారిటీ గెలుపే ధ్యేయంగా నాయకులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాలు సూచనల మేరకు నగరంలోని 9, 10, మరియు 20వ డివిజన్లలో గురువారం కూటమి నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కమ్మూరు నాగరాజు కూటమి ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. డివిజన్లలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, నగరాభివృద్ధికి చేయబోయే పనులను ప్రజలకు వివరించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి మేయర్ అభ్యర్థితో పాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

స్వతంత్ర మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఆర్. వసంతకుమారి విజ్ఞప్తి

ప్రజా జ్యోతి నందికొట్కూరు మున్సిపల్ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని స్వతంత్ర మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఆర్. వసంతకుమారి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె తనకు మద్దతు తెలిపి, గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైష్ణవి కాలేజ్ విద్యాసంస్థల అధినేత రవీంద్రబాబు, చౌడేశ్వరి సేవా సమితి ప్రధాన కార్యదర్శి చట్ట మురళి పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించండి

కూనవరం : అక్టోబర్ 29. (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) మండలంలోని భీమవరం గ్రామంలో చూచిరేవుల గూడెం ఎంపీటీసీ అభ్యర్థి నస్కూరి కామేశ్వరి, జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీపీఎం ఎంపీటీసీ అభ్యర్థి నస్కూరి కామేశ్వరిని, సీపీఎం బలపరిచిన వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి గుజ్జా బాబును గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆవుల మురళి,ఉపేంద్ర, శ్రీనివాసరావు, ధర్మయ్య, పొద్దయ్య,రాజు, బాబురావు,పార్టీ వైఎస్సార్‌సీపీ నాయకులు నోముల సత్యనారాయణ, కొండలరావు, మంద నర్సింహారావు, కట్టిబోయిన వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ గుజ్జా విజయ, శ్రీమంతుల నీలిమ, వెట్టి వినోద్ కుమార్, మల్లికార్జునరావు, గోళ్ల మధు, నవీన్ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకే ఓటేయండి... ఎంపీటీసీ అభ్యర్థిగా గెలిపించండి

- జోరుగా తండ్యాం ఎంపీటీసీ గుర్రాల సుమంత్ ఎన్నికల ప్రచారం

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండలం తండ్యాం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీచేస్తున్న గుర్రాల సుమంత్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను , అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్యగల వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమకు మద్దతు తెలిపి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ తరుపున ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కోల శ్రీను ప్రచారంలో పాల్గొని తన మద్దతు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాను బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణ పరిహారం ఇవ్వాలి,మాజీ ఎమ్మెల్యే చిర్ల.

ఆలమూరు, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):అర్నబ్ తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం ఆలమూరు మండలంలోని పెనికేరు, పినపళ్ల, చింతలూరు, సూర్యారావుపేట గ్రామాల్లో ఆయన పర్యటించి, తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, తీరా పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోయారని చిర్ల జగ్గిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఆయన కోరారు. రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని చిర్ల డిమాండ్ చేశారు.

అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారం చేస్తే చర్యలు

వాహనాలు సీజ్. జరిమానాలు, జైలు శిక్ష తప్పదు బాపట్ల డీఎస్పీ చంద్రమౌళి

బాపట్ల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులు మండల కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందకుండా వాహనాలు వినియోగించడం, సమావేశాలు నిర్వహించడం, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల డీఎస్పీ చంద్రమౌళి హెచ్చరించారు. గురువారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఎన్నికల నిబంధనలు, పోలీసుల చర్యల గురించి వివరించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలు, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమతి పత్రాలు లేకుండా ప్రచారం చేపడితే జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. విధించిన జరిమానాలను చెల్లించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుని జైలుకు పంపించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ ఆర్. రాంబాబు, రూరల్ సీఐ పాల్గొన్నారు.

ఎన్నికల భద్రతకు సాంకేతిక బలం - సమర్థ్ యాప్ ప్రారంభించిన ఎస్పీ

బాపట్ల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల వేళ పోలీస్ బలగాల సమన్వయం, భద్రతా పర్యవేక్షణను వేగవంతం చేసేందుకు బాపట్ల జిల్లా పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ గురువారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సమర్థ్ మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. యాప్ పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు, దాని పనితీరును అధికారులకు వివరించారు.ఎన్నికల సమయంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం, పోలీస్ సిబ్బంది కదలికలను పర్యవేక్షించడం, అవసరమైన ప్రాంతాలకు అదనపు బలగాలను త్వరితగతిన పంపించడం ఈ యాప్ ప్రధాన ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. కంట్రోల్ రూమ్ నుంచి గూగుల్ మ్యాప్స్ ఆధారంగా సిబ్బంది లొకేషన్ వివరాలను పర్యవేక్షించే అవకాశం ఉందన్నారు. దీనివల్ల పరిస్థితులకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేయవచ్చని పేర్కొన్నారు.ఏదైనా ప్రాంతంలో శాంతిభద్రతల సమస్య తలెత్తితే మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను వెంటనే అప్రమత్తం చేసి, అవసరమైన చోటకు తరలించేందుకు యాప్‌ఉపయోగ పడుతుందని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎస్ఓఎస్ బటన్ ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో పాటు, కంట్రోల్ రూమ్‌తో నేరుగా సంప్రదించే సదుపాయం కూడా ఉందన్నారు.ఒకే నోటిఫికేషన్‌తో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి సమాచారాన్ని చేరవేయడం, ఫోన్ నంబర్ల వివరాలను ఒకే వేదికపై అందుబాటులో ఉంచడం ద్వారా సమాచార మార్పిడి మరింత సులభతరం అవుతుందని ఎస్పీ తెలిపారు. ఇంటర్నెట్ సిగ్నల్ అందుబాటులో లేని పరిస్థితుల్లోనూ నోటిఫికేషన్ల ద్వారా సమాచారం చేరవేసే సదుపాయం ఉందని పేర్కొన్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఈ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్ బలగాల మధ్య సమన్వయాన్ని పెంచి, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.సుధాకర్, ఎస్బీ సీఐ నారాయణ, ఎలక్షన్ సెల్ సీఐలు సూర్యనారాయణ, శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కోలాహలం..అభిమానుల సందడి...తూముకుంట, వెలిగల్లులో సుగవాసి -- మండిపల్లి ఎన్నికల ప్రచార జోరు!

అడుగడుగునా ఆత్మీయ స్వాగతాలు... పూలదండలు, మంగళహారతులతో మహిళల నీరాజనాలు!

ప్రజల మధ్యకు కూటమినేతలు... గడపగడపకు ఎన్నికలప్రచారం!

గాలివీడు -ప్రజాజ్యోతి -రిపోర్టర్ దేశముద్రపు. కిరణ్ కుమార్.గాలివీడు మండలంలోని తూముకుంట, వెలిగల్లు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. శ్రీ సీతారామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు అభ్యర్థి శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారితో కలిసి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అడుగడుగునా ప్రజల ఆత్మీయ పలకరింపులు... మహిళల మంగళహారతులు.. పూలదండలతో ఘన స్వాగతాలు... కార్యకర్తల నినాదాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో నాయకులు ముందుకు సాగారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం... ప్రజల ఆకాంక్షలే ప్రాధాన్యం అంటూ,రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, మంత్రి శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు. పాలకొండ రాయుడు గారి కుటుంబ వారసత్వం... ప్రజలతో విడదీయలేని అనుబంధం... గాలివీడు అభివృద్ధే లక్ష్యం గా చేసుకొని ప్రజల ఆదరాభిమానాల మధ్య సాగిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నవంబర్ 5, 2026 గురువారం జరిగే ఎన్నికల రోజున గాలివీడు మండల ప్రజలు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి, తెలుగుదేశం పార్టీ,గ్రాజ అభ్యర్థి శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

అర్నాబ్ తుఫాన్ ధాటికి లబోదిబోమంటున్న రైతన్నలు

- చెరువులను తలపిస్తున్న వరి పంట పొలాలు కళ్లముందే నీటిపాలైన చేతికొచ్చిన పంట
- భారీ వర్షాలతో వేలాది ఎకరాల్లో వరి పంట మునక అప్పులు చేసి సాగు చేసిన రైతులకు తప్పని ఆర్థిక నష్టాలు
- పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుల ఆవేదన

పొందూరు , జ్యోతి న్యూస్ :పొందూరు మండలంలో భారీ వర్షాలు రైతులకు కన్నీళ్లను మిగిల్చాయి. ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వేలాది ఎకరాల్లో వరి పంటలు నీటమునిగాయి. చేతికొచ్చిన పంట కళ్లముందే నీటిపాలవడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాలు చెరువులను తలపిస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు.తుంగపేట, తాడివలస, సింగూరు, బొడ్డేపల్లి తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. నాగావళి నదికి వరద ప్రవాహం పెరగడం, గేట్లు ఎత్తివేయడంతో పాటు రెల్లిగడ్డ, మడ్డు వలస తదితర ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో వరద నీరు రహదారులపైకి చేరి పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరద నీరు పొలాల్లోకి చేరడంతో పంటలు పూర్తిగా ముంపునకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ఇప్పటికే తుఫాన్ వర్షాలతో నష్టపోయిన తమకు మరోసారి పంటలు ముంపునకు గురికావడం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు దారితీసిందని రైతులు వాపోతున్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసి సాగు చేసిన పంట నీటిపాలవడంతో ఎలా బతకాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని కన్నీరుమున్నీరవుతున్నారుపంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం తమ ఆశలను ఆవిరి చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతున్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించి పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా తగిన పరిహారం అందించి, సాగు కోసం చేసిన అప్పుల భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రకృతి ప్రకోపంతో దెబ్బతిన్న తమ వ్యవసాయాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలకు పొందూరు మండలంలో పలు ఇళ్లు కూలిపోయాయి. బాణం పంచాయతీలో 14 పూరిళ్లు, మట్టి ఇల్లు, పొందూరు గ్రామంలో

మరో మట్టి ఇల్లు కూలిపోయాయి. దీంతో బాధిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. విషయం తెలుసుకున్న హౌసింగ్ శాఖ ఏఈ బాబురావు ఆయా గ్రామాలను సందర్శించారు. విఆర్వో ఆశిరయ్య ఇళ్లు కూలిపోయిన బాధితుల వివరాలను సేకరించి ,వివరాలను ఏ .ఈ కు అందజేశారు. నష్టానికి సంబంధించిన వివరాలను నమోదు చేసి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై జనరల్ అబ్జర్వర్ పరిశీలన

బాపట్ల, అక్టోబర్ 29: జిల్లాలో నవంబర్ 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జనరల్ అబ్జర్వర్ ఏ.ఏ.ఎల్. పద్మావతి గురువారం బాపట్ల మండలంలోని బేతపూడి, వెదుళ్లపల్లి, స్టువర్టుపురం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలు, తాగునీటి వసతి, ఓటర్ల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, బాపట్ల ఆర్డీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం. కూటమి అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు

బాపట్ల అక్టోబర్ (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు కర్లపాలెం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. దమ్మనవారిపాలెం, బిడారుదిబ్బ, దుండివారిపాలెం, యాజలి, బుద్ధాం, యేట్రవారిపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో జడ్పీటీసీ కూటమి అభ్యర్థి నక్కల లక్ష్మి, ఎంపీపీ అభ్యర్థి చీరాల శ్రీనివాసరెడ్డి, బుద్ధాం ఎంపీటీసీ అభ్యర్థి పమిడి సింహాద్రి, యాజలి ఎంపీటీసీ అభ్యర్థి దామర్ల వీర రాఘవయ్య, దుండివారిపాలెం ఎంపీటీసీ అభ్యర్థి కేసాని యేసుబాబు పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు.

ఎన్నికల నిర్వహణలో భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యత

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ జి. రాజకుమారి, ఎస్పీ సునీల్ షోరన్

బేతంచర్ల, అక్టోబరు 29 (ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.బేతంచర్ల మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే పాఠశాలలో మున్సిపల్ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ సెంటర్, ఓట్ల లెక్కింపు హాళ్లను గురువారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన వసతులను సమీక్షించారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ అధికారులకు సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని, ఎన్నికల సామగ్రి భద్రపరిచే విషయంలో నిర్దేశిత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలి

రిసెప్షన్ సెంటర్‌లో ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చాలని, ఓట్ల లెక్కింపు హాళ్లలో సిబ్బందికి అనుకూలమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సునీల్ షోరన్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించి మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ జి. రాజకుమారి, ఎస్పీ సునీల్ షోరన్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో నరసింహులు, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, సీఐ డి. వెంకటేశ్వరరావు, తహసీల్దార్ నాగమణి, ఎస్ఐ రమేష్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ చొరవతో కోనసీమకు బాపట్ల పారిశుధ్య కార్మికులు

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించేందుకు 45 మంది బృందం తరలింపు

బాపట్ల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)ప్రకృతి విపత్తుల సమయంలో బాధిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు సమన్వయంతో పనిచేయాలన్న లక్ష్యంతో బాపట్ల జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో భాగస్వామ్యమైంది. ఆర్నాబ్ తుఫాను ప్రభావానికి గురైన కోనసీమ జిల్లాలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు బాపట్ల జిల్లా నుంచి 45 మంది పురపాలక పారిశుద్ధ్య కార్మికులు గురువారం బయలుదేరారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాల మేరకు కార్మికులను ప్రత్యేక బస్సులో కోనసీమకు పంపించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడటం, వ్యర్థాలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా మార్చడం వంటి పనుల్లో ఈ బృందం సేవలందించనుంది. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు తిరిగి సాధారణ జీవనాన్ని కొనసాగించేందుకు అవసరమైన పారిశుద్ధ్య పునరుద్ధరణ పనులకు ఈ బృందం సహకారం అందించనుంది.విపత్తు సమయంలో పరస్పర సహకారమే కీలకం అన్న భావనతో బాపట్ల జిల్లా నుంచి కార్మికులను పంపించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

తుఫాను అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా సాగితే ప్రజారోగ్య సమస్యలను నివారించడంతో పాటు పరిసరాలను త్వరగా సాధారణ స్థితికి తీసుకు రావడానికి అవకాశం ఉంటుంది.కలెక్టర్ ఆదేశాలతో బయలుదేరిన ఈ కార్మిక బృందం కోనసీమ జిల్లాలో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొని, అక్కడి స్థానిక యంత్రాంగానికి సహకారం అందించనుంది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు బాపట్ల జిల్లా నుంచి అందుతున్న ఈ తోడ్పాటు అంతర్‌జిల్లా సమన్వయానికి నిదర్శనంగా నిలుస్తోంది.

15వ వార్డులో రెండోసారి కౌన్సిలర్ అభ్యర్థిగా దేశెట్టి సుమలత

20 ఏళ్ల రాజకీయ అనుభవం.. సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపు

ప్రజా జ్యోతి -- నందికొట్కూరు నందికొట్కూరు పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా దేశెట్టి శ్రీనివాసులు భార్య దేశెట్టి సుమలత రెండోసారి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. సుమారు 20 ఏళ్ల రాజకీయ అనుభవంతో పాటు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశెట్టి కుటుంబం ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. రాజకీయాలతోపాటు సామాజిక సేవకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటం తమకు బలంగా మారుతుందని సుమలత ఆశిస్తున్నారు.

రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం

దేశెట్టి శ్రీనివాసులు 2006లో హౌసింగ్ బోర్డు, విద్యానగర్ ప్రాంతంలోని 11వ వార్డులో వార్డు సభ్యుడిగా పనిచేశారు. అనంతరం 2014లో సుబ్బారావుపేట, లింగం వీధి, కాలేజీ రోడ్డు పరిధిలోని 9వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తొలి మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. మాండ్ర శివానందరెడ్డికి ముఖ్య అనుచరుడిగా రాజకీయాల్లో కొనసాగుతున్న శ్రీనివాసులు, తన రాజకీయ అనుభవంతో ప్రజలకు సేవలందించారు. షాదీఖానా దేశ టి సుమలత హాయంలో సుబ్బారావుపేట స్కూల్, కలెక్టర్ రంజిత్ భాష, సహకారంతో 13 లక్షల సహకారంతో, మాండ్ర శివానందరెడ్డి సహకారంతో అయ్యప్ప స్వామి సిసి రోడ్లు 50 లక్షలు భూమి పూజ చేశారు. నీలి షికారి పేటలో 40 లక్షల రూపాయలతో మాండ్ర సహకారం ఎమ్మెల్యే గిత్త జయసూర్య సహకారంతో పూర్తి చేశారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్ట్ అండ్ సోషల్ సర్వీస్ లో 20 సంవత్సరాల నుంచి చేసిన సేవలకు, గౌరవ డాక్టరేట్ ఇచ్చారు. చిత్రలేఖనంలో 20,000వేల మంది కీ చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. వారిలో 400మంది కీ పై గా జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో విద్యార్థులకు గోల్డ్ అండ్ సిల్వర్ మెడల్ సాధించారు. తనకు చిత్రలేఖనంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 60కీ పై గా జాతీయ అవార్డులు అందుకున్నారు. నలుగురు ముఖ్యమంత్రిలచే అభినందించబడ్డాడు.

సేవా కార్యక్రమాల్లో ముందంజ

చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు, వినాయక ఉత్సవాలు, జమ్మి చెట్టు వద్ద జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో దేశెట్టి కుటుంబం గత 20 సంవత్సరాలుగా భాగస్వామ్యమవుతోంది. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా స్థానికంగా గుర్తింపు పొందారు.

కరోనా సమయంలో 63 రోజులపాటు సేవలు

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్లో దేశెట్టి శ్రీనివాసులు సుమారు 63 రోజులపాటు ప్రాణాలకు తెగించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు స్థానికంగా గుర్తింపు పొందారు. కరోనా కారణంగా మరణించిన వారి అంత్యక్రియల నిర్వహణలోనూ సహకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.

నేత్రదానంతో ఆదర్శంగా నిలిచిన కుటుంబం

దేశెట్టి శ్రీనివాసులు తండ్రి దివంగత నారాయణ నేత్రదానం ద్వారా సుమారు 50 మందికి చూపు ప్రసాదించేందుకు తోడ్పడినట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. గతంలో ఆయన లయన్స్ క్లబ్ సభ్యుడిగా పనిచేశారు. ఆయుర్వేద వైద్యుడిగా పాము కాటు, తేలు కాటుకు గురైన వారికి ఉచితంగా మందులు అందిస్తూ సేవలందించారు. సేవాభావాన్ని కుటుంబ వారసత్వంగా కొనసాగిస్తున్న దేశెట్టి కుటుంబం సామాజిక కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకుంది.

రెండోసారి ఎన్నికల బరిలో సుమలత

రాజకీయ అనుభవం, కుటుంబ నేపథ్యం, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం తమకు ప్రజల మద్దతు తెచ్చిపెడతాయని దేశెట్టి సుమలత ఆశిస్తున్నారు. 15వ వార్డు అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో రెండోసారి కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆమె, వార్డు ప్రజల ఆదరణతో విజయం సాధించాలని ప్రయత్నిస్తున్నారు. గతంలో తన భర్త రాజకీయంగా ప్రజలకు అందించిన సేవలు, కుటుంబం చేపట్టిన సామాజిక కార్యక్రమాలు ఎన్నికల్లో తనకు అనుకూలంగా మారుతాయని ఆమె వర్గీయులు భావిస్తున్నారు.

4 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి జగతాప్ శ్రీ లత ఎన్నికల ప్రచారం జోరు

ఎమ్మిగనూరు, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జగతప్ శ్రీ లత చైర్మన్ అభ్యర్థి మాచాని సునీత ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. వార్డులో ప్రజలను కలుస్తూ అభివృద్ధి చూసింది ఓటు వేయండి అంటూ ప్రజలకు అభివాదం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. “చెప్పాం… చేస్తున్నాం ” అనే నినాదంతో ప్రజలకు తమ సందేశాన్ని తెలియజేస్తూ, ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే, ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో సైకిల్ గుర్తును గుర్తించి, తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోనెపోగు అనిల్ కుమార్, కదిరి కోట శాంతిరాజ్, మద్రిక్ కిరణ్, కదిరి కోట శాంతన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

30వ వార్డులో ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఎన్నికల పర్యటన..

మధుబాబుకు అఖండ మెజారిటీ అందించాలి

ఎమ్మిగనూరు, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి): నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో 30వ వార్డులో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ కె.ఎస్. రఘు, 30వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎం. మధుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులు బనవాసి బసి రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్దతు కోరారు.

స్థానికుడికే పట్టం కట్టండి.. అభివృద్ధికి బాటలు వేయండిని అన్నారు.

ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ 30వ వార్డు అభ్యర్థి ఎం. మధుబాబు స్థానికుడు.. ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలో పోరాడే వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటే వార్డులోని తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, పెన్షన్ల సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.అలాగే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే బలమైన గొంతుకకు అవకాశం ఇచ్చినట్లవుతుంది. ప్రజల ఆశీర్వాదంతో మధుబాబుని అఖండ మెజారిటీతో గెలిపిస్తే 30వ వార్డు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీని గెలిపించాలని అన్నారు.

బోయిన్ చెరువుపల్లె ఎంపీటీసీ స్థానానికి వడ్డే మేకల విజయలక్ష్మి గారు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి, అక్టోబర్ 29 ప్యాపిలి మండలం బోయిన్ చెరువుపల్లె ఎంపీటీసీ స్థానానికి వడ్డే మేకల విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన బోయిన్ చెరువు పల్లె నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి గారు, కోట్ల సుజాతమ్మ గారు, తమ్మినేని రాజశేఖర్ నాయుడు గారు తదితర నాయకులు అందించిన సహకారం, ప్రోత్సాహానికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.

మారుమూల ప్రాంతాల్లో సి.పి.ఎం, పార్టీ ప్రచారం !..

కళ్తనూరు గ్రామం పడవపై వెళ్లి ప్రచారం!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి) కల్త్ నూరు, మారుమూల కొండరెడ్డి గిరిజన గ్రామంలో, సి.పి.ఎం, పార్టీ అభ్యర్థులు, పడవ పై గోదావరిలో సుమారు 5కిలో మీటర్లు, ప్రయాణించి, శ్రీరామగిరి, ఎం.పి.టి.సి, అభ్యర్థి పులి సంతోష్ కుమార్, వరరామచంద్రాపురం, జడ్పీ.టి.సి, అభ్యర్థి కారం సుజాత, ప్రచారం నిర్వహించారు. కల్త్ నూరు గ్రామంలో సుమారు 50, నుండి 60,గృహాలు ఉంటాయి.అక్కడ మొత్తంగా ఓట్లు ఓట్లు ఒకే ఒక్క పార్టీ కి పోలైయ్యే అవకాశాలు ఉన్నాయి.

త్రిముఖపోరులో విజయం ఎవరిదో!..

ఓటర్ల ముచ్చట్లు!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి) స్థానిక ఎలక్షన్ పోరులో, ప్రజల, వ్యాపారుల గృహిణులు, ఎలక్షన్. ముచ్చట్లు బిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. మీఓటు ఎవరికి అనే అంశంపై ప్రజాజ్యోతి ప్రజల్లో చైతన్యం కోసం చేసిన ప్రయత్నం కొత్త, కొత్త, అనుభూతిని కలిగించే విధంగా ఉన్నాయి. ప్రచారంలో లోపమా? ప్రజల్లో మార్పా? డిఫరెంట్ ఆలోచనలు ఓటరు ఆలోచించడం కోసమెరుపు. పార్టీ గుర్తులేకావడంతో ఓటర్ నాడిని పట్టుకోవడం కష్టంగా మారింది. నాయకులు ఊహించని ఫలితాలు వెలువడిన ఆశ్చర్యం అవసరం లేదు. ఓటరు తెలివి తేటల ముందు నాయకులు బేజారు కాక తప్పదు, ఓటర్ ఆలోచన కరెక్టుగానే ఉంది. ఎవ్వరికీ ఓటు వేయాలో ముందే ఫిక్స్ అయ్యే ఉన్నారు. మిశ్రమ ఫలితాలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. త్రిముఖ పోటీలో విజయంసాధిస్తే ఈసారి నిజమైన విజయంగా భావించవచ్చు. ఎవరిబలం ఎంతోకూడా తేల్చుకోవాల్సిన సమయం దగ్గర పడింది.మొత్తంగా చూస్తే ఏకపక్షంగా ఫలితాలు వచ్చినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. సమయం దగ్గర పడుతున్న కొద్ది ఉత్కంఠ భరితంగా ఉంటుంది. జడ్పీ. టి.సి, ఫలితాలు ముగ్గురి మధ్యపోటీ హోరాహోరీగా సాగుతోంది. ముగ్గురూ ముగ్గురే విద్యా వంతురాళ్ళు, బలగం, బంధుగణం, మెండుగా ఉన్నాయి. మూడు పార్టీలు బలమైన అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపారు. ఎవ్వరు విజయం సాధించినా స్వల్ప ఆధిక్యతతోనే బయటపడే అవకాశాలు ఉన్నాయి.ప్రచారం నువ్వానేనా అనేరీతిలో సాగుతోంది. చివరిరోజు వరకు పోరు ఇలాగేఉంటే ఫలితాలు కొద్దీపాటి మార్జిన్లోనే ఉంటాయి.ఒక్కొక్కసారి అద్భుతం జరుగినా జరగొచ్చు?. కొన్ని కొన్ని ప్రలోభాలు ఓటర్లును ప్రభావితం చేస్తాయనేది వస్తావిక ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాంటి ఏమైనా జరిగితే అనుకున్నది ఒక్కటీ,

అయిందిఒక్కటీ నానుడి తెలిసిందే?. ప్రస్తుతం జనం చేతిలో ఓటు, ఏవైపు తిరిగిద్దో చూడాలి. అధికారం పార్టీ తన స్థానాన్ని పదిల పర్చుకుంటుందా? ప్రతిపక్ష పార్టీగెలిచి నిలుస్తుందా? కమ్యూనిస్టు పార్టీ, (సి.పి.ఎం పార్టీ)పోరాటం ఫలిస్తుందా? (చూద్దాం మళ్లీ కలుద్దాం)

వైఎస్సార్‌సీపీ..నాయకుల మద్దతుతో హోరెత్తుతున్న ప్రచారం

అనంతగిరి మండలం. అక్టోబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్. మండలంలో స్థానిక సంస్థ ఎం.పి.టి.సీ జెడ్పి.టీ.సీ ఎన్నికల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్దతుతో హోరెత్తుతున్న ప్రచారం.మండలంలో జెడ్పి.టి.సి దూరు జయవర్ధని ఎం.పి. టీ.సీ సెంబి కౌసల్య అభ్యర్థులు సంయుక్తంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.గ్రామాలు, వార్డులలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహిస్తున్న జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుండడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతీ గ్రామం ఇంటి తిరుగుతూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు తమ సంక్షేమ విజన్‌ను, పేద ప్రజల హక్కుల పరిరక్షణను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతకు వై ఎస్ ఆర్ పార్టీ అందించిన ప్రాధాన్యతను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామస్తులు అభ్యర్థులకు నాయకులకు ఘనస్వాగతం పలుకుతూ తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ, నిజమైన ప్రజాపాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.ప్రజల సంక్షేమం ప్రగతే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల గుండెల్లో చెరగని స్థానం ఉందని పార్టీ సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి, పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని నాయకులు స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో భాక గురుమూర్తి సేంబి సన్యాసిరావు పాటి రవికుమార్ దారపి దుక్కు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్యాపిలి పంచాయతీలో ఎర్త్ పిట్స్ పరిశీలన.. మహిళా విద్యపై అవగాహన డిప్యూటీ ఎంపీడీవో, ఈవో.

ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి, అక్టోబర్ 29 ప్యాపిలి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎర్త్ పిట్స్‌ను గ్రామపంచాయతీ అధికారులు పరిశీలించారు. ఎర్త్ పిట్స్‌లో తగినంత నీరు పోస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తూ, ప్రతిరోజూ క్రమం తప్పకుండా తగినంత నీరు పోయాలని గ్రామపంచాయతీ ఈఓ నాగేశ్వరరావు, సిబ్బందికి సూచనలు చేశారు. ఎర్త్ పిట్స్ నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా వాటిని సక్రమంగా వినియోగించాలని తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కుటుంబాలను అధికారులు సందర్శించారు. ఆయా కుటుంబాల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థులతో మాట్లాడి, ఉన్నత విద్యను అభ్యసించేందుకు ముందుకు రావాలని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, ఉన్నత చదువులతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.మహిళా విద్యతో కుటుంబ అభివృద్ధి మహిళల విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని అధికారులు పేర్కొన్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే కుటుంబంలోని ఇతర సభ్యులకు కూడా విద్య ప్రాముఖ్యతను తెలియజేసి, కుటుంబాన్ని విద్యావంతమైన కుటుంబంగా తీర్చిదిద్దే సామర్థ్యం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా బాలికల చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అలాగే పరిసరాల పరిశుభ్రత, తడి-పొడి చెత్త నిర్వహణ, బిన్ బ్యాగ్ విధానం గురించి ఆయా కుటుంబాలకు వివరించారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను నిర్దేశించిన విధానంలో సేకరించి పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్యాపిలి గ్రామపంచాయతీ ఈఓ నాగేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీ.టి.సి,తో పాటు,ఎం.పి.పి కైవసం చేసుకుంటాం!..

మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి) అన్నీ అనుకున్నట్లు జరిగితే జడ్పీ.టి.సి, తో పాటు ఎం.పి.పి, కైవసం చేసుకుంటామని వై.కా.పా, కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆశాభావం వ్యక్తం చేశారు.గురువారం ఆయన ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ, ఓటరు కరెక్టుగానే ఉన్నారని ఫలితాలు వై.ఎస్.ఆర్, పార్టీకే అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, స్వతంత్రంగా, వచ్చి మా ఓటు రాజన్న కొడుక్కే అంటూ ఫ్యాన్ గుర్తు కూడా వారే చెప్పడం విశేషంమని ఆయన గుర్తు చేశారు. ఓటర్లు మావైపు ఉన్నారు. ఎవ్వరూ ఎన్ని కూయూక్తులు పన్నినా, ఫ్యాన్ స్పీడ్ ముందు జిమ్మిక్కులు సాగవని జోష్యం చెప్పారు. నేను ఎన్నో ఎన్నికలు చూశాను, ఈ సారి ఫలితాలు చక్కగా వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ వైపు క్లిర్గా కనిపిస్తున్నాయని మేము అనుకున్న దాని కన్నా ఇంకా మంచి ఫలితాలు చూస్తామని వివరించారు. టౌన్, రూరల్, అన్నీ స్థానాలు, మావైపే ఉన్నాయని తెలిపారు. చూస్తూ ఉండండి నేను చెప్పింది 100% నిజ మౌతుందని సూచించారు. కార్యకర్తలు బాగా కష్ట పడుతున్నారని, నాయకుల్లో సమన్వయం ఉందని తెలిపారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ఓటు అడుగుతామని వెల్లడించారు. మేము అధికారంలో ఉండగా ఏం చేశామొ వివరిస్తామని చెప్పారు. ఆహోర్నిశలు కష్ట పడతాం అనుకున్నది సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలకు బుగ్గన సమక్షంలో సన్మానం!

ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి అక్టోబర్ 29 డోన్ పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్యాపిలి మండలానికి చెందిన ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి తమ అభిమానం, గౌరవాన్ని చాటుకున్నారు ప్యాపిలి మండలంలో వివిధ ఎంపీటీసీ స్థానాల నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల ఆదరణతో ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో జలదుర్గం-2 ఎంపీటీసీ గుట్టలపల్లి లక్ష్మీదేవి, ఎన్. రాచర్ల ఎంపీటీసీ షేక్ నబీ రసూల్, నేరేడుచర్ల ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, పి. రంగారెడ్డిపల్లె ఎంపీటీసీ తప్పెట రామలక్ష్మి, ప్యాపిలి-1 ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, ప్యాపిలి-3 ఎంపీటీసీ బి. చిన్న సుంకయ్య, ఉంటకొండ ఎంపీటీసీ సోబోలు విజయ తదితరులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీలకు పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

11వ వార్డు అభ్యర్థి ఎస్.ఎం.డి. జమీల్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి

ప్రజా జ్యోతి నంది కొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల సందడి నెలకొంది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని 11వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్.ఎం.డి. జమీల్ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి పాల్గొని అభ్యర్థితో కలిసి వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా అభ్యర్థి జమీల్, టీడీపీ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి స్థానిక ప్రజలను, వార్డులోని ఓటర్లను నేరుగా కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఆదరించాలని ఎస్.ఎం.డి. జమీల్ ప్రజలను కోరారు. వార్డులోని ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు, స్థానికంగా నెలకొన్న పరిస్థితుల గురించి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవడం ద్వారా తన అభ్యర్థిత్వాన్ని ప్రజలకు పరిచయం చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. టీడీపీ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి ప్రచారంలో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో ఎన్నికల సందడి కనిపించింది. అభ్యర్థితో కలిసి వార్డులో పర్యటిస్తూ ప్రజలను కలవడం, ఎన్నికల ప్రచారంలో భాగస్వాములు కావడం ద్వారా పార్టీ నాయకులు తమ ప్రచార కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వార్డులోని ఓటర్లను కలుస్తూ తమ అభ్యర్థికి మద్దతు కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, నిషార్, హబీబ్, అఫ్రిద్,తో పాటు ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల నేపథ్యంలో 11వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసే కార్యక్రమాన్ని టీడీపీ నాయకుట్రిపుల్ ఇంజన్ సర్కారుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామస్థాయిలో అభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు అండగా నిలవాలని జనసేన నాయకులు పెద్దపూడి విజయకుమార్, మన్నె శ్రీకాంత్‌లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 27 నెలల్లోనే 90 శాతం హామీలను అమలు చేసిందని ఏలూరి తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.1.50 లక్షల కోట్ల మేర ప్రజలకు ప్రయోజనం చేకూర్చినట్లు వివరించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2.0, స్త్రీశక్తి పథకాలతో మహిళలు, విద్యార్థులు, రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.12,600 కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలకు ఆటంకాలు సృష్టించేలా వైసీపీ కోర్టుల్లో కేసులు వేసిందని విమర్శించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి స్థానిక సంస్థలు కీలకమని పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, పేదలకు గృహ నిర్మాణం, రైతులకు సాగునీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ సమన్వయం అవసరమని ఏలూరి సాంబశివరావు అన్నారు. గ్రామాల ప్రగతి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.లు కొనసాగించారు.

4వ వార్డులో వైసీపీ చైర్మన్ అభ్యర్థి మరియు వైసిపి కౌన్సిలర్ అభ్యర్థి గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారం

గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగో వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి జింకల సుచిత్ర ఆహ్వానం మేరకు, అవార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున చైర్మన్ అభ్యర్థిగా ఎన్. వెంకటలక్ష్మి, నాలుగో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జింకల సుచిత్ర పోటీ చేస్తున్నారని వివరించారు. ఓటర్లు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి, చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్ అభ్యర్థిని కూడా భారీ మెజా రిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జింకల రామాంజనేయులు, వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఎద్దుల శంకర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రాజశేఖర్, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షులు నవీన్, పంచాయతీరాజ్ యువజన నియోజకవర్గ అధ్యక్షులు తిక్కస్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు జయరామిరెడ్డి, వార్డుకు చెందిన మహిళలు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

14వ వార్డుల్లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికోట్కూరు పురపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి 14 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.14వ వార్డులో బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అపూర్వస్వాగతం పలికారు కాలనీ వాసులు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న వైఎస్ఆర్సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.మున్సిపాలిటీ వైఎస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థిగా షేక్ ఫాతిమాబీ 14వ వార్డు అభ్యర్థి షేక్ షబనా ఫ్యాన్ గుర్తుపై అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సీపీని ఆశీర్వదించాలని, నందికోట్కూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, వార్డు ఇంచార్జులు, మహిళా కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె గ్రామంలో కార్డన్ సెర్చ్.. అనుమానాస్పద వ్యక్తులపై పోలీసుల నిఘా

(ప్రజా జ్యోతి న్యూస్) ప్యాపిలి - అక్టోబర్ 29: ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా అక్టోబర్ 29 ఉదయం ప్యాపిలి మండలం గార్లదిన్నె గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలపై దృష్టి సారించి ఇంటింటా తనిఖీలు చేపట్టారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, బయట వ్యక్తులు ఎవరైనా గ్రామంలో ఉన్నారా అనే కోణంలో విచారణ జరిపారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో విద్యుత్ శాఖ తక్షణ సహాయక చర్యలు

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్ల పునరుద్ధరణకు ఏఈ సుధీర్ చర్యలు

పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్: అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పొందూరు మండలంలో విద్యుత్ శాఖ తక్షణ సహాయ చర్యలు చేపట్టింది. బలమైన గాలులకు చెట్లు విద్యుత్ వైర్లపై విరిగిపడటంతో పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో అప్రమత్తమైన మండల విద్యుత్ శాఖ అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టారు.మండల విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను చేపట్టారు. బురిడి, కంచరం, పెనుబర్తి, సింగూరు గ్రామాలతో పాటు పొందూరు వెటర్నరీ ఆసుపత్రి సమీపంలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులతో పాటు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను తిరిగి ఏర్పాటు చేశారు.తుఫాన్ ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో పరిస్థితులను చక్కదిద్దేందుకు సిబ్బంది క్షేత్రస్థాయిలో శ్రమించారు.

వైసీపీ, సీపీఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

ఇరు పార్టీల ముఖ్య నేతలు బొప్పెన కిరణ్, ఆకుల వెంకట రామారావు పిలుపు

ఎటపాక, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న వైసీపీ, సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, వైసీపీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు పిలుపునిచ్చారు. గురువారం నల్లకుంటలో ఇరు పార్టీల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, కనీసం ప్రత్యర్థులను నామినేషన్లు కూడా వేయనీయకుండా కూటమి నేతలు గుండాయిజానికి పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన కూటమి సర్కారుకు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. వైసీపీ, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు జడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరి విజయానికి పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో, సమిష్టిగా పనిచేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో విస్సాపురం ఎంపీటీసీ అభ్యర్థి సోందే రామారావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి., మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, వైసీపీ నాయకులు కోడూరి నవీన్, కోటి తదితరులు పాల్గొన్నారు.

రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేయండి

-- కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

గుంతకల్లు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా గుంతకల్లు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి గురువారం గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలోని 29, 30, 13, 2వ వార్డుల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, చైర్మన్ అభ్యర్థికి ఒక ఓటు, కౌన్సిలర్ అభ్యర్థికి మరో ఓటు --- రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చెట్ల చిట్టెమ్మ, 30వ వార్డు అభ్యర్థి బోయ హనుమం తు, 13వ వార్డు అభ్యర్థి అంకె అనిత, 2వ వార్డు అభ్యర్థి మెహరిన్నా బేగం కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా రూ.100 కోట్ల నిధులు తీసుకొచ్చామని, ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి అవసరాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు కూడా కూటమి ప్రభుత్వాని కి చెందినవారైతే అభివృద్ధి పనుల సమన్వయానికి మరింత అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ నాయకులు చేసే హామీలను పరిశీలించి, పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సంక్షేమ పథకాలు

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

ముత్తుకూరు, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు చేస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన బ్రహ్మ దేవి, పిడతా పోలూరు గ్రామాల్లో పర్యటించినారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. శాసనసభ్యులు వెంట అధికార పార్టీ నాయకులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో పేద రైతులకు భూమి యాజమాన్య హక్కు పత్రాలు కల్పించామని అన్నారు. గిరిజన కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కూటమి ప్రభుత్వానికి ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసే వాళ్ళు అవసరమో లేక దుర్మార్గాలు చేసే వాళ్ళు అవసరమా అనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని శాసనసభ్యులు సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, విష్ణువర్ధన్ రావు శర్మ, షేక్ అలీ ముత్తు, దీనయ్య, సతీష్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం

--చింతూరు-2 ఎంపీటీసీ అభ్యర్థిగా ఇంటింటి ప్రచారం.

--అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజల ముందుకు స్వతంత్ర అభ్యర్థి పట్రా దుర్గ.

చింతూర్ ప్రజాజ్యోతి అక్టోబర్ 29 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో చింతూరు-2 ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్రా దుర్గ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం బలపరుస్తున్న ఆమె, సంఘ నాయకులతో కలిసి ప్రజలను కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా పట్రా దుర్గ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, ఆత్మగౌరవం ప్రతి ఒక్కరికీ అందాలని ఆకాంక్షించారు. సమాజంలోని పేదలు, దళితులు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాసేవే ప్రధాన ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలిచానని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. చింతూరు-2 ఎంపీటీసీ స్థానంలో తనకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో సేవ చేసే అవకాశం కల్పించాలని వినమ్రంగా విజ్ఞప్తి చేశారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కుమార్ ఇంటి, మహిళా కమిటీ సభ్యురాలు కిలో లక్ష్మి తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

తోవిలో జోరుగా సాగుతున్న కూటమి ఎంపీటీసీ అభ్యర్థి తలారి నాగరాజు ఎన్నికల ప్రచారం..

కౌతాళం,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి గురువారం రోజున కౌతాళం మండలం తోవి గ్రామంలో కూటమి అభ్యర్తి తలారి నాగరాజు ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగిస్తూ ప్రజల వద్దకు వెళ్ళి ఈ రెండున్నర ఏళ్లగా అందించిన సంక్షేమం అభివృద్ది గురించి ప్రజలకు తెలియజేస్తూ ఎంపీటీసీ అభ్యర్థిగా నన్ను తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుతో మీ ముందుకు వచ్చిన అని తెలియజేస్తూ, ఆశీర్వ దించాలని కోరుతూ,ప్రజల ఆదరణ,కార్యకర్తల కష్టం,మా నాయకుల సమష్టి కృషి సహకారంతో, రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు అన్న ప్రోత్సాహంతో, విజయ లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలియజేశారు.

ట్రిపుల్ ఇంజన్ సర్కారుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి.

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామస్థాయిలో అభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు అండగా నిలవాలని జనసేన నాయకులు పెద్దపూడి విజయకుమార్, మన్నె శ్రీకాంత్‌లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 27 నెలల్లోనే 90 శాతం హామీలను అమలు చేసిందని ఏలూరి తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.1.50 లక్షల కోట్ల మేర ప్రజలకు ప్రయోజనం చేకూర్చినట్లు వివరించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2.0, స్త్రీశక్తి పథకాలతో మహిళలు, విద్యార్థులు, రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.12,600 కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలకు ఆటంకాలు సృష్టించేలా వైసీపీ కోర్టుల్లో కేసులు వేసిందని విమర్శించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి స్థానిక సంస్థలు కీలకమని పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమి స్తోందని, పేదలకు గృహ నిర్మాణం, రైతులకు సాగునీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవడం తో పాటు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరా యంగా కొనసాగాలంటే కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ సమన్వయం అవసరమని ఏలూరి సాంబశివ రావు అన్నారు. గ్రామాల ప్రగతి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.

ఎంపీటీసీ అభ్యర్థి మోచర్ల ను మత్స్యకారులు గెలిపించాలి.

మత్స్యకార గ్రామాల్లో టీడీపీ నాయకులు ఈదురు ఎన్నికల ప్రచారం.

ముత్తుకూరు, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) కృష్ణపట్నం ఎంపిటిసి స్థానం బిట్-2 తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోచర్ల మురళీకృష్ణను మత్స్యకారులు అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆ దిశగా సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం సాయంత్రం మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ తో పాటు స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ, మామిడాల శ్రీనివాసులు, కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ, గోవిందయ్య, మత్స్యకార సంఘం నాయకులు ఏడుకొండలు, స్థానిక పార్టీ కార్యకర్తలు తోపాటు గ్రామస్తుల తో కలసి అభ్యర్థి మురళీకృష్ణను వెంటపెట్టుకొని ఇంటింటి ప్రచారం చేశారు. కరపత్రాలు అందజేసి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని పార్టీ నాయకులు ఈదురు మత్స్యకారులను కోరారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మందు బాబుల ఆగడాలని అరికట్టాలి

దువ్వూరు,అక్టోబరు29 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో మందుబాబులు బహిరంగంగా పంట పొలాలు, గుడి, బడి అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తూ వీరంగం సృష్టిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని జడ్జి కొట్టాలు పోయే మార్గమధ్యలో రాత్రి పూట మందుబాబుల ఆగడాలు స్థానికులు, పరిసర పంట పొలాల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.త్రాగిన మద్యం సీసాలను పగలగొట్టి జనాలను సంచరించే ప్రదేశంలో, పంట పొలాలలో వేయడం వల్ల రైతన్నలు పనుల నిమిత్తం పాదరక్షలు లేకుండా పనులు నిర్వహించేటప్పుడు గాజు పెంకులు గుచ్చుకోవడం వలన గాయాల పాలవుతున్నారని తెలిపారు.సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తులు ఎవరైనా మందు బాబులకు బహిరంగ ప్రదేశంలో తాగడం, మందు సీసాలు పగలగొట్టి జనసంచార ప్రదేశంలో పంట పొలాలలో వేయడం మంచిది కాదని,వెంటనే సంబంధిత అధికారులు, పోలీసు వారు స్పందించి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

డీఆర్ఎం కార్యాలయం వద్ద ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైకాపా మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నబాబు

గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): పట్టణంలోని డీఆర్ఎం కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెంగినేని వెంకటలక్ష్మిని, ఆయా వార్డుల నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థు లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు (చిన్న బాబు) రైల్వే ఉద్యోగులను కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామి రెడ్డి, గాదిలింగేశ్వర బాబు మాట్లాడుతూ ప్రజలు తమ అమూల్యమైన ఓటును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి నెంగినేని వెంకటలక్ష్మి తో పాటు, వివిధ వార్డుల నుంచి పోటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులందరినీ అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి.ఎం. భాష, పలువురు ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ పొందాలి

- 31 వ తేదీ 5 గంటలలోపు ఎంపిడిఓ కార్యాలయానికి హాజరు కావాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి సూర్యప్రకాష్

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:స్థానిక ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పొందూరు మండలానికి చెందిన ఓటర్లలో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు ఈ నెల 30 నుండి 31 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ను అందించడం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి సూర్యప్రకాష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్ వాసుదేవ రావు తెలిపారు.31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా పొందూరు ఎంపీడీఓ కార్యాలయానికి స్వయంగా హాజరుకావాలని అధికారులు సూచించారు. ఎన్నికల డ్యూటీ ఆర్డర్‌తో పాటు ఉద్యోగి ఐడీ కార్డును తీసుకువచ్చి పోస్టల్ బ్యాలెట్‌ను పొందాలని తెలిపారు.

గుంతకల్లు మున్సిపల్ ఎన్నికలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పాటించాల్సిన పోలీస్ వారి సూచనలు తెలిపిన డిఎస్పి శ్రీనివాసరావు

గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): పట్టణంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వద్ద క్రమశిక్షణ పాటించాలి. ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు ఎన్నికల నియమాలకు సహకరించాలని గుంతకల్లు ఎస్ డిపిఓ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు పలు సూచనలు ఈ క్రింది విధంగా తెలిపారు.ఓటర్లు తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలు. క్యూలైన్‌లో నిలబడాలి: పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఏర్పాటు చేసిన సూచికలు, పోలీసుల ఆదేశాల ప్రకారం క్రమపద్ధ తిలో క్యూ లైన్‌లో నిలబడాలి. ఇతరులను తోసుకుంటూ ముందుకు వెళ్లకూడదు. మొబైల్ ఫోన్లు తీసుకురావద్దు: పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకూడదు. అవసర మైతే బయట ఏర్పాటు చేసిన అధికారిక భద్రతా సూచనలను పాటించాలి. వాటర్ మరియు ఇంకు బాటిళ్లు తీసుకురావద్దు: పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్లు, ఇంకు పెన్నులు లేదా ఇతర అనుమతి లేని వస్తువులను తీసుకెళ్లకూడదు. నిషేదిత వస్తువులు తీసుకొని రావద్దు: చట్టవిరుద్ధమైన ఆయుధాలు, కర్రలు, అగ్గిపెట్టె, నిషేదిత వస్తువులు లేదా ఇతర ప్రమాదకర వస్తువులతో పోలింగ్ కేంద్రానికి రావద్దు. గుంపులుగా గుమికూడకూ డదు: ఎన్నికల సంధర్భంగా " 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ " పోలింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులుగా నిలబడటం, చర్చలు చేయడం, రహదా రులు లేదా ప్రవేశ మార్గాల ను అడ్డుకోవడం చేయకూడదు. ఓటరు గుర్తింపు పత్రం వెంట ఉంచుకోవాలి: ఓటరు గుర్తింపునకు అవసరమైన చెల్లుబాటు అయ్యే పత్రాన్ని, ఎన్నికల అధికారులు సూచించిన విధంగా వెంట తీసుకురా వాలి. ఓటరు స్లిప్ ఒక్కటే గుర్తింపు పత్రం కాదు: ఓటరు స్లిప్ ఉంటే దానితో పాటు అవసరమైన గుర్తిం పు పత్రాన్ని కూడా సమర్పించాలి. ఓటు గోప్యతను కాపాడాలి: ఓటు ఎవరికి వేశారో ఇతరులకు చూపిం చడం, ఓటు వేయాలని బలవంతం చేయడం లేదా ఓటు గోప్యతకు భంగం కలిగించడం చేయకూడదు. ప్రచారం చేయకూడదు: పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీలకు అనుకూలంగా నినాదాలు చేయడం, ఓటర్లను ప్రభావితం చేయడం, ప్రచార సామగ్రిని పంపిణీ చేయడం చేయకూ డదు. ఎన్నికల నిబంధనల ప్రకారం వర్తించే ప్రచార నిషేధ పరిధిని పాటించాలి. వాగ్వాదాలు, గొడవలకు దూరంగా ఉండాలి: ఇతర ఓటర్లతో వాగ్వాదాలకు దిగకూడదు. ఏదైనా సమస్య ఉంటే పోలింగ్ సిబ్బంది లేదా పోలీసులకు తెలియజేయాలి. ఓటు వేయడానికి ఇతరులను అడ్డుకోవద్దు: ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునే అవకాశం ఇవ్వాలి. పోలింగ్ సిబ్బంది సూచనలు పాటించాలి: పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది ఇచ్చే సూచనలకు సహకరించా లి. అనుమతి లేని ప్రాంతాల్లోకి వెళ్లకూడదు. ఫొటోలు, వీడియోలు తీయకూడదు: ఓటు వేస్తున్న సమయంలో ఫొటో లు, వీడియోలు తీయడం లేదా ఓటు గోప్యతను భంగం చేసే చర్యలకు పాల్పడకూడదు. వృద్ధులు, దివ్యాంగులకు సహకరిం చాలి: ఎన్నికల నిబంధనల ప్రకారం వారికి కల్పించిన ప్రత్యేక సౌకర్యా లను వినియోగించుకునేలా సహకరించాలి. ఒకరి తరఫున మరొకరు ఓటు వేయకూడదు: తప్పుడు గుర్తింపుతో ఓటు వేయడం, ఇతరుల ఓటు హక్కును దుర్వినియోగం చేయడం చట్టరీత్యా నేరం. పోలింగ్ పూర్తయిన వెంటనే వెళ్లిపో వాలి: ఓటు వేసిన తరువాత పోలింగ్ కేంద్రం వద్ద అనవసరంగా నిలబడ కుండా అక్కడి నుంచి వెళ్లిపోవాలి. మద్యం సేవించి రావద్దు: మద్యం లేదా ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో ఉండి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించ కూడదు. తప్పుడు ప్రచారం చేయకూడదు: పోలింగ్‌కు సంబంధించి తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాప్తి చేయడం లేదా ఇతరులను భయభ్రాంతులకు గురిచే యడం చేయకూడదు. అలా చేసిన వారిపైన చట్టపర మైన చర్యలు తీసుకొనబడును. ఫిర్యాదులను అధికారులకు తెలియజేయాలి: ఓటు వేయకుండా అడ్డుకోవడం డబ్బు లేదా ఇతర ప్రలోభాలు చూపడం, బెదిరింపులు వంటి ఘటనలు ఎదురైతే ఎన్నికల అధికారులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

గ్రామ మరియు రాష్ట్రభివృద్ధి కూటమి నాయకత్వంతోనే సాధ్యం

కూటమి తెలుగుదేశం బలపరిచిన జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య

ప్రతి పల్లె కూటమి ప్రభుత్వాన్ని స్వాగతిస్తుంది...మండల అధ్యక్షులు చూడి సురేష్

కౌతాళం,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి గురువారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఓబుళాపురం,ఎరిగేరి మరియు అగసలదిన్నె గ్రామాల నందు కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా ఆగసలదిన్నె ఎంపీటీసీ అభ్యర్థిగా తలారి యల్లమ్మని ఉరుకుంద గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా పెద్ద సిద్దయ్యని జడ్పీటీసీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను మరియు ఓటరు మహాశయులను హృదయపూర్వకంగా చూడి ఉలిగయ్య కోరారు.గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్నికల హామీల బాగంగా ఇచ్చిన ప్రతి హామీని విడతల వారిగా అమలుచేసి మీ ముందుకు వచ్చామని మనల్ని ఆశీర్వదించి సమగ్ర అభివృద్ధి సంక్షేమన్ని కొనసాగించేందుకు

మీ సహాయ సహకారాలు ఓటు అనే ఆయుధం తో ప్రోత్సాహించాలని మా ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధికి మనందరం ఓటుతో ఆయనకు

కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమములో గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

చీరాల, రేపల్లెలో భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

బాపట్ల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. గురువారం చీరాల, రేపల్లె సబ్ డివిజన్లలో పర్యటించిన ఆయన పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల బందోబస్తు, సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల గుర్తింపు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చీరాల మున్సిపాలిటీ పరిధిలో 44 పోలింగ్ కేంద్రాలను ఆరు జోన్లుగా విభజించి 12 రూట్ మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. రేపల్లె మున్సిపాలిటీలో 44 పోలింగ్ బూత్‌లకు మూడు జోన్లుగా భద్రతా ప్రణాళిక రూపొందించి ఏడు రూట్ మొబైల్ బృందాలను సిద్ధం చేశారు. వీటితో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను అందుబాటులో ఉంచారు. రెండు సబ్ డివిజన్ల పరిధిలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కూడా

ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను, రేపల్లె ఏబీఎం డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. రేపల్లె ప్రకాశం మున్సిపల్ స్కూల్‌లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు, బారికేడ్లు, పార్కింగ్ సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఎలక్షన్ సెల్ కంట్రోల్ రూమ్ నంబర్ 8333813228 లేదా అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశాల్లో బాపట్ల అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డీఎస్పీ అబ్దుల్ అజీజ్‌తో పాటు ఆయా సబ్ డివిజన్ల సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు అనేక హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలం

:-ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానన్న చంద్రబాబు సంపద సృష్టిస్తానని చెప్పి నిత్యవసర ధరలు విపరీతంగా పెంచారు.

:-జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరువ...సంక్షేమ పథకాలు మళ్లీ ప్రజలకు దక్కాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే ఓటు

:-టిడిపి మోసపూరిత పాలనకు స్వస్తి చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి..

వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి అధికారంలోకి రావడానికి 'సూపర్ సిక్స్' పేరుతో చంద్రబాబు నాయుడు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చారని, అధికారం చేపట్టాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానని, సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు నేడు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుడి నడుం విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే చేరిందని, అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందించారని గుర్తుచేశారు. సంక్షేమ ఫలాలు మళ్లీ ప్రతి పేదవాడికీ దక్కాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. టిడిపి మోసపూరిత పాలనకు ప్రజలు స్వస్తి చెప్పి, వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పట్టణ నాయకులు గ్రామ, నాయకులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు

తోవిలో ఫ్యాన్ హోరు ఎన్నికల ప్రచారం షురూ

-మండలంలో సత్తా చాటేందుకు సిద్ధమైన ఫ్యాన్ సైన్యం.

కౌతాళం,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి కౌతాళం మండలం తోవి గ్రామంలో ఫ్యాన్ ప్రభంజనం షురూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం మాజీ సర్పంచ్ గీత్తర్ నరసప్ప ఆధ్వర్యంలో మొదటి రోజు ఉత్సాహంగా ప్రారంభమైంది.ఈ ప్రచారంలో భాగంగా ముందుగా గ్రామంలోని లక్ష్మమ్మ అవ్వ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరంనాయకులు గడప గడపకు వెళ్లి ప్రచారం చేపట్టడం జరిగింది.ప్రజల్లో మరింత ఉత్సాహాన్ని నిలిపేందుకు కృషి చేశారు.ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరిస్తూ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే పేదలకు నిజమైన సంక్షేమం అందిందని,అమ్మఒడి,ఆసరా,చేయూత,విద్యా దీవెన లాంటి పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి,ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు.ఫ్యాన్ గాలి బలంగా వీస్తోందని,ప్రజలంతా వైసీపీకే అండగా ఉన్నారని తెలిపారు. తోవి గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గీత్తర్ చిన్న నరసమ్మను ఎంపీటీసీ గా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేసే వ్యక్తులని, వారిని గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి అండగా నిలుస్తారని పేర్కొన్నారు. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, వైఎస్సార్‌సీపీ విజయమే సంకల్పంగా తోవి గ్రామాల్లో వీధుల గుండా ప్రయాణించి,గడప గడపకు వైసీపీ పార్టీ అభివృద్ధి పట్ల వివరించి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపారు.

నగరడోనలో మహిళల ధర్నా.. ఎస్ఐను సస్పెండ్ చేయాలని డిమాండ్

చిప్పగిరి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): చిప్పగిరి ఎస్ఐ సి.వి. నరసింహులు తీరును నిరసిస్తూ నగరడోన గ్రామానికి చెందిన మహిళలు గురువారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఇంటి వద్ద పోలీసులు మహిళలపై దాడి చేసి గాయపరిచారని వారు ఆరోపించారు. ఎస్ఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో దాదాపు గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.మహిళలు తెలిపిన వివరాల ప్రకారం వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఇంటికి గురువారం చిప్పగిరి ఎస్ఐ సి.వి. నరసింహులు వెళ్లారని, ఆ సమయంలో అభ్యర్థి ఇంట్లో లేకపోవడంతో అక్కడున్న మహిళలపై దాడి చేసి గాయపరిచారని ఆరోపించారు. అభ్యర్థి ఆరోగ్యం సరిగా లేక ఆస్పత్రికి వెళ్లినట్లు చెప్పినా పోలీసులు వినలేదని పేర్కొన్నారు. మహిళల పట్ల అనుచిత పదజాలంతో మాట్లాడి, దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని చిప్పగిరి డిప్యూటీ తహసీల్దార్ మహేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ధర్నా చేస్తున్న మహిళలకు చిప్పగిరి పోలీసులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వారు ఆందోళన విరమించలేదు. ఎస్ఐను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, ఆలూరు ఎస్ఐ మన్మధ విజయ్ ధర్నా ప్రదేశానికి చేరుకుని మహిళలతో మాట్లాడారు. సీఐ జోక్యంతో మహిళలు ధర్నా విరమించినప్పటికీ, ఎస్ఐ వ్యవహారశైలిపై తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

మహిళలపై దాడి చేయడం దారుణం: ఎమ్మెల్యే విరుపాక్షి

నగరడోన ఘటనపై ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి స్పందిస్తూ, మహిళలపై దాడి చేశారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎంపీటీసీ అభ్యర్థిపై బైండోవర్ కేసు నమోదు చేసే క్రమంలో మహిళలపై చేయి చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అభ్యర్థి ఆరోగ్యం సరిగా లేక ఆస్పత్రికి వెళ్లినట్లు చెప్పినా వినకుండా ఇంట్లోకి వెళ్లి మహిళల పట్ల దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు. మహిళలను విచారణకు తీసుకురావాల్సి వస్తే మహిళా పోలీసుల సహకారం తీసుకోవాలని, పురుష పోలీసులు మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరికాదని అన్నారు. ఎన్నికల విధుల్లో ఎస్ఐ నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. మహిళల పట్ల అనుచిత పదజాలం ఉపయోగించడం, దాడి చేశారన్న ఆరోపణలపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని మహిళలు, వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కుండ గుర్తుకు ఓటు వేసి 6వ వార్డు అభివృద్ధికి సహకరించండి: టీ కేశప్ప

గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): కుండ గుర్తుకు ఓటు వేసి ఆరో వార్డు అభివృద్ధికి సహకరించాలని టి.కేశప్ప వార్డు ప్రజలను కోరారు. 6వ వార్డులో టి.కేశప్ప ఇండిపెండెంట్గా కుండ గుర్తు తో పోటీ చేస్తున్నానని వార్డులోని కేశప్ప ఇంటింటికి తిరుగుతూ కుండ గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని గురువారం వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశప్ప మాట్లాడుతూ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో మూడవ నెంబర్ గల కుండ గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపిస్తే వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమం పథకాలు అర్హులైన వారందరికీ అందేలా కృషి చేస్తూ వార్డు అభివృద్ధి చేస్తానని వార్డు ప్రజలకు తెలియజేశారు.

బధినేహాల్ గ్రామంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గ్రామ పెద్దలు.

కౌతాళం, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి బదినేహాల్ గ్రామంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో గ్రామ పెద్దలు వీరభద్ర గౌడ,మాజీ సర్పంచ్ ప్రసన్న గౌడ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉమా కాంత రెడ్డి,విశ్వనాథ రెడ్డి,మూదుక రెడ్డి,వెంకట రెడ్డి,ఉప్పరహాల్ జడ్పీటీసీ అభ్యర్థి కే.లింగన్న,ఎంపీటీసీ అభ్యర్థి శ్రీ మతి రాధమ్మ,కార్యకర్తలు ఓటర్ మహాశలను కలిసి ఫ్యాన్ గుర్తుకు మీ అమూల్యమైన రెండు ఓట్లు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.పోలింగ్ తేదీ 5.11.2026న గురువారం ఉదయం 7.00గంటల నుండి సాయంత్రం 5.00వరకు ఉంటుందని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగం కావాలన్నారు.ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో నెరవేరిస్తామని తెలియజేశారు.

27వ వార్డులో కోట్ల సుజాతమ్మ, కమలేష్ ఇంటింటి ప్రచారం

డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 29 నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోమున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా 27వ వార్డులో మాజీ ఎమ్మెల్యే, కూటమి మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థికోట్ల సుజాతమ్మ,27వ బీజేపీ వార్డు కౌన్సిలర్ కూటమి అభ్యర్థి కమలేశ్,తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డోన్ నియోజకవర్గ అభివృద్ధికి తాను చేసిన కృషిని, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, డోన్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. 27వ వార్డులో బీజేపీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కమలేశ్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని కోరారు.

అర్నబ్ తుఫాన్ వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జనసేన పార్టీ నేత బండారు శ్రీనివాస్.

చొప్పెల్ల, నర్సిపూడి, నవాబుపేట, కలవచర్ల గ్రామాల్లో పర్యటన

ఆలమూరు అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):అర్నబ్ తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ గురువారం ఆలమూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. చొప్పెల్ల, నర్సిపూడి, నవాబుపేట, కలవచర్ల గ్రామాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి, అరటి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా బాధిత రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేసిన రైతులు ప్రకృతి వైపరీత్యం కారణంగా తీవ్రంగా నష్టపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ప్రకటించడం వారికి కొంత ఊరట నిచ్చే అంశమని తెలిపారు.ఈ పర్యటనలో కూటమి నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సాలూరు వైసిపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గిరి రఘు ప్రచార హోరూ

ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు పట్టణ మున్సిపల్‌లో జరుగు తున్న పురపాలక ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థి గిరి రఘు వైసిపి పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు అందరము సమిష్టిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనుట ఎంతో సంతోషాన్ని కలగచేసిందని, కౌన్సిలర్అభ్యర్థి గిరి రఘు మీడియాతో మాట్లాడుతూ వార్డులో ప్రతి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని ప్రజలను కోరారు.,ప్రచారంలో వైసీపీ పార్టీ సమిష్టి ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఓటు హక్కు కలిగిన ప్రతి వారు అనగా పెద్దలు,యువతీ యువకులు, శ్రామికులు, రైతులు, ఆడపడుచులు మా సోదర సమానుడైన నీకు ఎన్నికలలో అండగా నిలబడి తమ ఓటును సద్వినియోగ పరుచుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విజయం చేకూరుస్తారని, నాకు వార్డు న్, అభివృద్ధిలోమరింత బాధ్యతను పనిచే విధంగా ఉందన్నారు, ప్రజలకు గతం లో కౌన్సిలర్ గా పనిచేశానని జగన్మోహన్ రెడ్డి, రాజన్న దొర నాయకత్వం లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని పొందినందుకు అభినందిస్తున్నామ న్నారు, ప్రతి వారిని కలుపుకొని నా కుటుంబముగా తలంచి నడుచుకనే స్వభావముగల ,నన్ను ఎన్నుకొని, గతంలో భరోసా ఇచ్చారని అందుకు 22వార్డు ఓ టర్ మహాశయులకు పేరుపేరునా కృతజ్ఞతలు పాదాభివంద నాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు , కొసమెరుపు.. 22వ వార్డు కౌన్సిలర్ సభ్యునిగా విజయం సాధించిన తక్షణ కర్తవ్యంగా,వార్డు అభివృద్ధి ,ప్రజల సంక్షేమం చేయగల సమర్థుడు అని అభినందించారు అని తెలిపారు, వార్డు ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా, వార్డు లో ఉన్న ఆధ్యాత్మిక దేవాలయాలు అభివృద్ధి, ప్రజా సంక్షేమం, అధికారులను కలుపుకొని వార్డు అభివృద్ధికి కృషి సాలూరు పట్టణ వార్డుల్లోకెల్లా ఉన్నతమైన వార్డుగా ఉండేవిధంగా కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పా?

బేతంచర్ల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి

పట్టణ ప్రగతే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

రోడ్‌షోలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పిలుపు

బేతంచర్ల:అక్టోబర్29, (ప్రజా జ్యోతి) బేతంచర్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రధాన లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బేతంచర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం టీడీపీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన రోడ్‌షో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డి, యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ, కూటమి చైర్మన్ అభ్యర్థి లోకేష్ గౌడ్‌తో పాటు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. రోడ్‌షోకు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరై ఎన్నికల ప్రచారానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు కూటమి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రాధాన్యమని పేర్కొన్నారు.బేతంచర్ల భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు, మద్దతు అవసరమని ఆయన అన్నారు. చైర్మన్ అభ్యర్థి లోకేష్ గౌడ్‌తో పాటు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి పట్టణ ప్రగతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ లోడ్డ శేఖర్, ఆర్ఎస్ రంగాపురం టిడిపి సీనియర్ నాయకులు వారల రాముడు ,లొడ్డ రామమద్దయ్య, తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కూటమి జడ్పిటిసి, ఎంపీటీసీ, అభ్యర్థుల ఇంటింటి ప్రచారం జోరు..

గ్లాసు, సైకిల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

కంబదూరు అక్టోబర్:29(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కంబదూరు మండల కేంద్రంలో కూటమి పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళి, రెండో సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి సుధారాణి, మూడో సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి ఇబ్రహీంవలి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం కంబదూరు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, మండల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళికి గ్లాసు గుర్తుపై ఓటు వేసి, ఎంపీటీసీ అభ్యర్థులు గాజుల సుధారాణి, ఇబ్రహీం వలికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, లింగ సురేంద్ర, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనారిటీ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండల మైనారిటీ జనరల్ సెక్రెటరీ సికిందర్, తిప్పేస్వామి, శీన, రవి, రామంజి తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి విజయానికి ఐక్యంగా శ్రమించండి:ఎన్నికల అబ్జర్వర్ కే.హరి పిలుపు

:-మళ్లీ వైసీపీ వస్తే శ్రీలంక తరహా ఆర్థిక సంక్షోభం

:-కౌతాళం జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్య

కౌతాళం,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే శ్రీలంక దేశంలో మాదిరిగా ఘోరమైన ఆర్థిక సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఎన్నికల అబ్జర్వర్ కే. హరి హెచ్చరించారు. కౌతాళం మండల పరిధిలోని అక్కమ్మ తోటలో గల రామకృష్ణ నివాసంలో కూటమి నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కే.హరి మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ మధ్య ఉన్న చిన్నపాటి విభేదాలను పక్కనబెట్టి ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

వీడిన ఉత్కంఠ -- బరిలో ఉలిగయ్య:

కూటమి పొత్తులో భాగంగా కౌతాళం జడ్పీటీసీ స్థానంపై గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ స్థానం నుండి కూటమి తరపున టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. జడ్పీటీసీ అభ్యర్థి ఉలిగయ్యతో పాటు మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కూటమి శ్రేణులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఓటరును కలిసి విజయానికి కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కూటమి మండల ముఖ్య నాయకులు, జడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రేఖపల్లిలోవై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరు!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)రేఖపల్లి ఎం.పీ.టీ.సీ సెగ్మెంట్ పరిధిలో వై. ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ,ఎన్నికల ప్రచారహోరు వందలాదిగా,బయలుదేరిన కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న,వరరామచంద్రాపురం,మండల జడ్పి.టి.సి,అభ్యర్థి బంధం విజయలక్ష్మి,ఎం.పీ.టీ.సీ అభ్యర్థి సోడి దినేష,పాల్గొని ఓట్లువేసి గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి పాటు పడతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాది రెడ్డి సత్తిబాబు, జిల్లా నాయకులు చిక్కాల బాలకృష్ణ, (బాలు) నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సాలూరు ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

సాలూరు మండలంలో ఎన్నికల ప్రచారం మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు

ప్రజాజ్యోతిన్యూస్ మామిడిపల్లి, కూర్మారాజుపేటలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు గెలిపించాలని తెలిపిన మంత్రి కోరారు.కూటమి ప్రభుత్వం వచ్చిన నుండి నీటి వరకు 100 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం అని తెలిపారు.

ఆనాడు చెప్పాం - ఈనాడు చేస్తున్నాం

కూటమి ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే ఎంతో అభివృద్ధి చేశాం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మీ పంచాయితీల్లో రోడ్లు వేసాం సాలూరు మండలంలో ఎంపీపీ అభ్యర్థిగా కోట లక్ష్మణ, జడ్పీటీసీ అభ్యర్థిగా అప్పికొండ రమాదేవి, ఎంపీటీసీ అభ్యర్థిగా డొంక అన్నపూర్ణమ్మను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు ఆముదల పరమేష్, పార్టీ నాయకులు అప్పికొండ యుగంధర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం..కూటమి అభ్యర్థి జి. జంగలి శివ శంకర్ ఎంపీటీసీ అభ్యర్థిని గెలిపించండి

దేవనకొండ ,అక్టోబర్, 29 ప్రజా జ్యోతి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోనే కుంకనూరు ఎంపీటీసీకి పోటీ చేస్తున్న జి. జంగలి శివశంకర్ అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని కుంకనూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలొ టీడీపీ గ్రామ సీనియర్ నాయకులు జి. లక్ష్మన్న గారు ఈ. రాజగోపాల్ గౌడ్ ఆర్ రామప్ప రెడ్డి మరియు టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు.

ముత్తుకూరు, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముత్తుకూరు గ్రామ పంచాయితీ పరిధిలోని నాలుగు ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దేవా రెడ్డి అశోక్ రెడ్డి, దివ్య కుమారి, సుజాత, పావని లు ఐక్యతరాగంతో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలు చేత పట్టుకుని ప్రతి ఇంటికి వెళ్లి వీటిని అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అభ్యర్థుల వెంట రాష్ట్ర వైకాపా మహిళా కార్యదర్శి లతా రెడ్డి, మాజీ ఎంపీపీ సుగుణ, మాజీ ఎంపిటిసి నవీద్ భాష, దళిత నాయకులు టి రాజా, రామయ్య, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని అభ్యర్థులు అన్నారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేస్తే ప్రజలకు సులభతరంగా సేవలు చేస్తామని ఇంటింటి ప్రచారంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సంక్షేమలతోనే మహిళల సాధికారత సాధ్యం..

:-స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య

:-దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు మరియు ఉపాధివకాశాలు.. మంత్రాలయం ఇంచార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కుమారులు రాకేష్ రెడ్డి,టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ యువ నాయకులు సతీష్ నాయుడు మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు

కౌతాళం, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి గురువారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం పొదలకుంట-మదిరే మరియు తొవి గ్రామాల నందు కూటమి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థిగా కోసిగి మాలతని, తలారి నాగరాజు,మండల జడ్పీటీసీ అభ్యర్థిగా నన్ను మీ ఉలిగయ్యని మీ అమూల్యమైన సైకిల్ గుర్తు ఓటుతో అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని,భవిషత్తులో గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తామని కూటమి కూటమి ఎన్నికల భాగంగా ప్రతి హామీని విడతల వారిగా అమలుచేసి చేసి,రాష్ట్రం ఆర్థిక ఇబ్బందిలో ఉన్న, పేదల ముఖంలో ఆనందం నింపగలిగమని,భవిషత్తులో మహిళల మరియు అన్నదాతల సంక్షేమ అభివృద్ధి కోసం మనం కూటమి ప్రభుత్వాన్ని కొనసాగించాలని ఇప్పుడు స్థానిక సంస్థలో ఎన్నికలో కూటమి ఎంపీటీసీ,జడ్పీటీసీ అభ్యర్థులను ఆశీర్వదించి ప్రతి పల్లెలో కూటమి సత్తా చూపాలని ఓటరు మహాశయులను హృదయపూర్వకంగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమములో గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

దొడియంలో జడ్పీటీసీ అభ్యర్థి ప్రచారం

ప్రజా జ్యోతి న్యూస్ వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం దొడియం గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి నారపురెడ్డి జగన్మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో పర్యటించి స్థానిక నాయకులు, ప్రజలను కలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ తన అభ్యర్థిత్వాన్ని ప్రజలకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించిన ఆయనకు పార్టీ నాయకులు సహకరించారు. గ్రామస్థులను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మండలంలో జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జదీశ్వర రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు యాదవ్, భూపాల్, లక్ష్మీ నరసయ్య, భాస్కర్ రెడ్డి, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం..కూటమి అభ్యర్థి వెంకట్ రెడ్డినీ గెలిపించండి

కౌతాళం ,అక్టోబర్, 29 ప్రజా జ్యోతి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోనే బాపురం ఎంపీటీసీకి పోటీ చేస్తున్న వెంకట్ రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని దమ్ములదిన్నెలో గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శివ మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గుడ్డేళ్ల నుంచి కంబదూరు వరకు వేముల శారద భారీ ర్యాలీ

టెంకాయ గుర్తుకు ఓటేసి గెలిపించండి.. స్వతంత్ర అభ్యర్థి వేముల శారద విజ్ఞప్తి

తండ్రి వేముల గంగన్న ఆశయాల సాధనే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కంబదూరు అక్టోబర్:29(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: మండల జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి వేముల శారద ఎన్నికల ప్రచారంలో భాగంగా తన సొంత గ్రామమైన గుద్దేళ్ల నుంచి భారీ కాన్వాయ్‌తో కంబదూరుకు చేరుకున్నారు. కంబదూరు చెక్‌పోస్టు కూడలి వద్ద ఆమెకు అభిమానులు, అనుచరులు క్రేన్ సహాయంతో భారీ పూలహారం వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ జనసందోహం మధ్య మల్లేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల శారద మాట్లాడుతూ.. తన తండ్రి వేముల గంగన్న ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, స్వతంత్ర అభ్యర్థిగా ప్రాంత సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజల ముందుకు వచ్చానని స్పష్టం చేశారు. అనంతరం మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడి నుంచి కంబదూరు పురవీధుల్లో ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు టెంకాయ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ర్యాలీలో వేముల శారద అభిమానులు, అనుచరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికై పనిచేసే వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి దస్తగిరిని గెలిపించండి

వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి దస్తగిరికి సీపీఐ సంపూర్ణ మద్దతు...

కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి..

బేతంచెర్ల: అక్టోబర్29(ప్రజా జ్యోతి) బేతంచర్ల నగర పంచాయతీ ఎన్నికల్లో మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు బలపరిచిన వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరిని గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దూదేకుల దస్తగిరి, ఏఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు మధు, ప్రదీప్ లు సీపీఐ కార్యాలయం నందు తిరుమలేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ, వైఎస్ఆర్సిపి, ప్రతిపక్ష పార్టీలు కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలనే ఉద్దేశంతో స్థానిక సంస్థల ఎన్నికలలో పొత్తు ధర్మాన్ని పాటించి బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరి ని గెలిపించాలని తద్వారా బేతంచర్ల పట్టణంలో కనీస మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల అభివృద్ధికై ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచన చేయాలని సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, రాష్ట్రంలో విచ్చలవిడిగా నిత్యవసర సరుకుల ధరలు పెంచుతున్న ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేయాలని వస్తున్న చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు అందుకు సరైన అవకాశమే బేతంచర్ల లో జరుగుతున్న నగర పంచాయతీ ఎన్నికల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికై బాటలు వేసే సిపిఐ, వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, బాలు, రాముడు, సుబ్బరాయుడు, గోపి, నాగరాజు, పెంచలయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శిగా మాహంకాళి దేవేందర్

ఉద్యమకారుడికి సముచిత గుర్తింపు.. పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం

ఇంత గొప్ప అవకాశం కల్పించిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు

పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తా: మాహంకాళి. దేవేందర్

తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా :

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం మాటేడు గ్రామానికి చెందిన మాహంకాళి దేవేందర్‌కు కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించారు. దేవేందర్ ని తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారుడికి పార్టీ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించడంపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర..

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మాహంకాళి దేవేందర్ తనదైన శైలిలో నిరసన తెలిపి ఉద్యమ స్ఫూర్తిని చాటుకున్నారు. తొర్రూర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి సెంటర్ వరకు మోకాళ్లపై నడిచి రాష్ట్ర సాధన పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం మాటేడు గ్రామ మాజీ ఉపసర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ ప్రజల్లో గుర్తింపు పొందారు.

ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు

తన నియామకంపై మాహంకాళి దేవేందర్ హర్షం వ్యక్తం చేశారు. తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే తనకు సహకారం అందించిన జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మాహంకాళి దేవేందర్ పేర్కొన్నారు. తొర్రూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనుభవం, గ్రామస్థాయిలో పనిచేసిన పరిచయాలతో పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని దేవేందర్ వెల్లడించారు.

తుఫాన్ బాధితులకు అండగా కూటమి నాయకులు,ట్యాంకర్ ద్వారా తాగునీటి పంపిణీ.

ఆలమూరు, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): అర్నబ్ తుఫాను ప్రభావంతో ఆలమూరు మండల కేంద్రంలోని ఎర్ర కాలనీలో తలెత్తిన తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కూటమి నాయకులు ముందుకు వచ్చారు. కాలనీ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన నాయకులు, ఈదల రాంబాబు ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీటిని పంపిణీ చేశారు.తుఫాను కారణంగా ఏర్పడిన పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ ప్రజలకు తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించి, వారికి అండగా నిలిచారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణ సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.తుఫాను ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కూటమి నాయకులు ముందుకు రావడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఈదల నల్లబాబు, రావాడ సత్తిబాబు, వంటిపల్లి సతీష్, శిరిగినీడి పట్టాభి, మానేపల్లి శ్రీను, చీపురుపల్లి గణేష్, వంటపాటి అర్జున్‌తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం కు ఓటెయ్యండి...

ప్రజల సమస్యల పరిష్కారంల బాధ్యత సిపిఎం దే

సిపిఎం అభ్యర్థులు విస్తృత ప్రచారంలి...

మండల ప్రజానీకం సిపిఎం పార్టీ అభ్యర్థుల సుత్తి కొడవలి చుక్క గుర్తుకి ఓటు వేయడం ద్వారా మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం బాధ్యత తీసుకుంటుందని ఆ పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ సిపిఐ నాయకులు నరస రావు లు పేర్కొన్నారు మండలంలోని జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులు విజయానికి దేవనకొండ కుంకనూరు తెర్నేకల్లు కోటకొండ గ్రామాలలో ఆ పార్టీ కార్యకర్తలు అభ్యర్థులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు ఇప్పటికే మండలంలో సాగునీరు అంశాల్లో వామపక్ష పార్టీలో నికరమైన పోరాటాల నిర్వహిస్తున్నాయని మండలంలోని ప్రతి ఎకరాకు నీరు కావాలని హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి పంట కాలువ నిర్మాణం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అదేవిధంగా మండలాన్ని కరువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ విస్తృతమైన ఉద్యమాలు చేశామని భవిష్యత్తులో వాటి సాధన కోసం మండల వ్యాప్తంగా ప్రజానీకాన్ని సమీకరించుకొని పోరాటాలు చేయడం ద్వారా ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ సిపిఎం పార్టీ తీసుకుంటుందని సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వాన్ని నిలదీసి పోరాటాలు చేస్తామని అందుకు మండల ప్రజానీకం సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారికి విజ్ఞప్తి చేశారు మండలంలో జడ్పిటిసి అభ్యర్థి బోయపావనీ దేవనకొండ రెండు ఎంపీటీసీ అభ్యర్థి చిప్పగిరి పాండురంగడు మూడవ ఎంపీటీసీ అభ్యర్థి ముక్కెళ్ల ప్రభావతి కుంకనూర్ ఎంపీటీసీ అభ్యర్థి కే శ్రీనివాసులు, తెనేకల్ అభ్యర్థి రవీంద్రబాబు కోటకొండ ఎంపీటీసీ అభ్యర్థి కేదారి గారి కౌలుట్లయ్య స్వామి అదేవిధంగా ఆ పార్టీ నాయకులు అశోక్ యూసుఫ్ భాషా,సూరి బజారి, కెపి రాముడు, మహబూబ్ బాషా ,నాగేంద్ర, సుధాకర్ ,రంగడు , నాగరాజు ,సుభాన్, మహబూబ్ బాషా, లోకయ్య, శివ భాస్కర్ రాజు ఆయా వీధుల్లోని యువకులు పాల్గొన్నారు

నెల్లిపాక అభివృద్ధికి ఒక్క అవకాశం ఇవ్వండి

వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి కొర్సా ధర్మయ్య విజ్ఞప్తి

సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల సంపూర్ణ మద్దతు

'ఫ్యాన్' గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

ఊపందుకున్న ఎన్నికల ప్రచారం.. శ్రేణుల ఉత్సాహం

ఎటపాక, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): నెల్లిపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొర్సా ధర్మయ్యకు సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ప్రచార పర్వం మరింత జోరందుకుంది. అన్ని వర్గాల మద్దతుతో ఆయన గెలుపును కాంక్షిస్తూ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి కొర్సా ధర్మయ్య మాట్లాడుతూ.. నెల్లిపాక సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా తాను పనిచేస్తానని స్పష్టం చేశారు. స్థానికులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజల అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేసేందుకు నెల్లిపాక పంచాయతీ పరిధిలోని ఓటర్లు తనకు ఒక్క అవకాశం కల్పించి, వైఎస్సార్‌సీపీ గుర్తు అయిన 'ఫ్యాన్' గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నాయకులు చిలుకూరు నాగయ్య, గద్దల రమణయ్య, జగడి బాబు, ముదిగొండ వినయ్ కుమార్, పింగిలి కిషోర్, పింగిలి ఎంకన్న, జిలకర సాంబయ్యలతో పాటు పలువురు కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేపడుతున్న రిసోనెన్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లాలో అసలు ఎలాంటి అనుమతులు లేకుండా 2027–28 విద్యా సంవత్సరానికై జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్నటువంటి రిసోనెన్స్ యాజమాన్యం కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు టిఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జ్వాల మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ విద్యా సంవత్సరం పూర్తికాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాల అడ్మిషన్స్ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు అదే విధంగా ప్రైవేటు కళాశాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అసలు విద్యాశాఖ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత విచ్చల విడిగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఆ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నుంచి గుర్తింపు వచ్చిన తర్వాతనే అడ్మిషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అవసరమైతే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు వెళ్లి ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

31న జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

నిజామాబాద్ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 31న (శనివారం) ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో విచ్చేయాలని కోరారు.

ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

38,40వ డివిజన్లలో భూమిపూజ చేసిన నగర మేయర్ కూరగాయల ఉమారాణి

నిజామాబాద్ : నగర అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం 38వ డివిజన్‌లో సీసీ డ్రెయిన్, కల్వర్టు నిర్మాణ పనులకు, 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ యాదవ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు శివచరణ్, భక్తవత్సలం, వాహిద్, స్థానిక ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి --

. వ్యవసాయ అధికారి సిద్ధి రమేశ్వర్.

రెంజల్ : రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భూమారెడ్డి, గ్రామస్తులు కార్తీక్ యాదవ్, ఫెరోజ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి మండలంలో హోరెత్తుతున్న కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

తాళ్లపూడి, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. కూటమి అభ్యర్థులకు మద్దతుగా టీడీపీ సీనియర్ నాయకులు నామా కొండబాబు ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్నదేవరపేట గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థులు చెవ్వూరి రాము, మైనం వెంకటేశ్వరరావు, ప్రక్కిలంకలో దేరా పద్మ, తిరుగుడుమెట్టలో శివపార్వతి పూజారి మరియు జడ్పీటీసీ అభ్యర్థి కొక్కిరిపాటి అనంతలక్ష్మిలకు మద్దతుగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు ఇంకా మరింత అభివృద్ధి చెందుతాయఅన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొటారు వెంకట్రావు, యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, చెవ్వూరి బంగారురాజు, కూచిపూడి నరేంద్ర, కొప్పాక కోట్నీస్, అన్నంరెడ్డి రమణ, నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ, నామా నరేంద్ర కుమార్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

నవంబరు 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఛట్ పూజోత్సవాలు

హైదరాబాద్ ఉత్తర భారతీయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజోత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసేందుకు జీవో విడుదల చేయడంపై జన్ సేవా సంఘ్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో నవంబరు 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఛట్ పూజోత్సవాలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బిశ్వదీప్ సింగ్ వెల్లడించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పూజోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్కుతో పాటు మొత్తం 30 ఘాట్‌లలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబరు 13, 14 తేదీల్లో భక్తులు ఉపవాస దీక్షలు చేపడతారని, 15న సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో నీటిలో నిలబడి సూర్యభగవానుడికి పూజలు చేస్తారని వివరించారు. 16న తెల్లవారుజామున 5 గంటల నుంచే సూర్యోదయ పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. సుమారు లక్ష మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ సూర్యభగవానుడిని ఆరాధించడం ఛట్ పూజ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంతో పాటు నేపాల్‌లోనూ ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నవంబరు 15, 16 తేదీలను రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాలుగా ప్రకటించాలని బిశ్వదీప్ సింగ్ కోరారు.

విజిలెన్స్ ఆవేర్నెస్ వీక్ పేరిట వాక్

హైదరాబాద్ అవినీతి రహిత సమాజం ఏర్పడినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోమన్ యాదవ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని విజిలెన్స్ ఆవేర్నెస్ వీక్ పేరిట వాక్ నిర్వహించారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు హైదరాబాద్ సంజీవయ్య పార్క్ నుండి జలవిహార్ వరకు గొడుగులతో వినూత్నంగా వాక్ నిర్వహించారు. సమాజాన్ని అవినీతి అనే జబ్బు పట్టిపీడిస్తుందని ... అవినీతిపై పోరాటం చేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. అవినీతి రహిత దేశం కోసం పాటుపడాలని నినాదాలు చేస్తూ వాక్ నిర్వహించారు.

తెలంగాణ మొత్తాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలి సీపీఐ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్ ఎల్ నినో పేరుతో కరువు విలయ తాండవం చేస్తోంది . రాజకీయంగా ఒకరిపైనన ఒకరూ బురద జల్లుకోవడం మానేసి దీని నుంచి ఎట్లా బయటపడాలో ఆలోచించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కరువు అనేది ప్రపంచ వ్యాప్తంగా సంభవించింది. కరువును కొన్ని మండలాలకే పరిమితం చేయకూడదు. తెలంగాణ మొత్తాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలి. బియ్యం ధర, నీళ్ల ట్యాంకర్ ధరలు ఇప్పుడే పెరిగిపోయాయి. ఎక్కడైనా అక్రమంగా నిల్వ చేస్తే సీపీఐ కరువు దాడులు చేస్తోందని హెచ్చరించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తుంది . జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసేలా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. కరువు పరిస్థితిని పరిశీలించేందుకు నవంబర్ 3, 4 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తాం. బ్రెజిల్ లో కమ్యూనిస్టులు మళ్లీ గెలిచారు . ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టులు గెలుస్తున్నారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల్లో కాంగ్రెస్ తొండిగా వ్యవహరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు కోరాయి. సీపీఐ నుంచి కూడా పోటీ చేయాలనే ఆలోచన ఉంది . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ తర్వాత పోటీ చేయాలా వద్దా అనేది తెలుస్తుందని అన్నారు

నిరుద్యోగ యువతకు బీఎంఆర్ ఫౌండేషన్ అండ..

250 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

వికారాబాద్ ల్లా తాండూరులో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తోంది బీఎంఆర్ ఫౌండేషన్. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న సుమారు 250 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. తాండూరులోని విలియం మూన్ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువత, పేద కుటుంబాలకు బీఎంఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను అభినందించారు. అభ్యర్థులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆర్థిక పరిస్థితులు భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదని, పట్టుదలతో చదివి పోలీస్ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులకు మెరుగైన శిక్షణ అందించడంతో పాటు, ప్రాథమిక పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్టులు, తుది పరీక్షకు కూడా శిక్షణ అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో బీఎంఆర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

బీవీ అడ్డ ఎమ్మిగనూరు గడ్డ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి

సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు -- అభివృద్ధికి మీ ఓటు

ఎమ్మిగనూరు, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): పట్టణంలో ఎన్డీఏ కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మాచాని సునీత, ఎన్డీఏ కూటమి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 39వ వార్డు మల్లారివీధి, తొపయ్య గుడి ప్రాంతంలో తురేగల్ నజీర్, 40వ వార్డు ముగతి పేటలో కనికె మహాదేవి, 41వ వార్డు ముగతి పేటలో బండ జమున, 42వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో ఈడిగ లక్ష్మి, 43వ వార్డు శివన్న నగర్‌లో పి. షహీన్ బేగం, 44వ వార్డు శివన్న నగర్, జోగి కాలనీలో వై. ఎర్రన్న, 29వ వార్డు సంజీవయ్య నగర్, ఎల్లమ్మబేడులో బీజేపీ అభ్యర్థి శ్రీమతి వీజీ ఉషా గంగ గార్లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, చెత్తపై పన్ను, అమ్మఒడి వంటి పథకాల అమలు తీరుపై ప్రశ్నించారు. మరోవైపు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఎమ్మిగనూరు పట్టణంలో రూ.157 కోట్లతో 24 గంటల తాగునీటి ప్రాజెక్టు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే బనవాసి ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ద్వారా చేనేత రంగానికి ప్రోత్సాహం లభించడంతో పాటు మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. "ఎమ్మిగనూరు అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ప్రతి వార్డులో సైకిల్ గుర్తుకు, మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి" అని ఎమ్మెల్యే బీవీ ప్రజలను కోరారు. ఎమ్మిగనూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలందరూ ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

39 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి తురేకల్ నజీర్ ఎన్నికల ప్రచారం జోరు

ఎమ్మిగనూరు, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, 39వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తురేకల్ నజీర్, చైర్మన్ అభ్యర్థి మాచాని సునీత ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. వార్డులో ప్రజలను కలుస్తూ అభివృద్ధి చూసింది ఓటు వేయండి అంటూ ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. "చెప్పాం... చేస్తున్నాం..." అనే నినాదంతో ప్రజలకు తమ సందేశాన్ని తెలియజేస్తూ, ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే, ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో సైకిల్ గుర్తును గుర్తించి, తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరినట్లు తెలిపారు.

తాళ్లపూడి మండలంలో హోరెత్తుతున్న కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

తాళ్లపూడి, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. కూటమి అభ్యర్థులకు మద్దతుగా టీడీపీ సీనియర్ నాయకులు నామా కొండబాబు ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్నదేవరపేట గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థులు చెవ్వూరి రాము, మైనం వెంకటేశ్వరరావు, ప్రక్కిలంకలో దేరా పద్మ, తిరుగుడుమెట్టలో శివపార్వతి పూజారి మరియు జడ్పీటీసీ అభ్యర్థి కొక్కిరిపాటి అనంతలక్ష్మిలకు మద్దతుగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు ఇంకా మరింత అభివృద్ధి చెందుతాయఅన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొటారు వెంకట్రావు, యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, చెవ్వూరి బంగారురాజు, కూచిపూడి నరేంద్ర, కొప్పాక కోట్నీస్, అన్నంరెడ్డి రమణ, నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ, నామా నరేంద్ర కుమార్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కూటమి జడ్పీటిసి, ఎంపీటీసీ, అభ్యర్థుల ఇంటింటి ప్రచారం జోరు..

సైకిల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

అక్టోబర్:29(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఎ. జ. రాఘవేంద్ర దేవనకొండ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో కూటమి పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళి, రెండో సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి సుధారాణి, మూడో సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి ఇబ్రహీంవలి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం కంబదూరు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, మండల అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి హారిక చంద్రమౌళికి గ్లాసు గుర్తుపై ఓటు వేసి, ఎంపీటీసీ అభ్యర్థులు గాజుల సుధారాణి, ఇబ్రహీం వలికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, లింగ సురేంద్ర, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనారిటీ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండల మైనారిటీ జనరల్ సెక్రెటరీ సికిందర్, తిప్పేస్వామి, శీన, రవి, రామంజి తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,